

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 204 శుక్రవారం 10 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల : 05

# సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతే లక్ష్యం

- అందుకే కొత్త పాసు పుస్తకాలు ఇస్తున్నాం
- జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామన్న సీఎం
- అవినీతి లేకుండా పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని, ఎవరూ ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకువచ్చామన్న సీఎం



**అమరావతి**

భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదని అది జీవనాధారం, భద్రత, గౌరవమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే లక్ష్యంతోనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నట్లు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లిలో 'మీ భూమి–మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ఇక్కడకు వచ్చినట్లు చంద్రబాబు తెలిపారు. మీ సంతోషంతో నా జన్మ ధన్యమైంది: పట్టాదారు పాస్‌పుస్తకం తమ చేతికందినప్పుడు ప్రజల్లో కలిగిన సంతోషం చూసి జన్మ ధన్యమైందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎంత విధ్వంసం అవ్వాలో అంత అయిందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకండా పోయిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయన్న సీఎం వాటిని ఇప్పుడు కూటని ప్రభుత్వం దారిలో పెడుతూ - మిగతా3లో

## నారీశక్తిని బలోపేతం చేద్దాం



- మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ
- ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్
- లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- బ్లాగ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు
- ప్రభుత్వ, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా సహకరించాలి

## దేశాన్ని నడిపించే వారే నిజమైన హీరోలు

- వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలి
- ఏయూ శతాబ్ది ఉత్సవ మెగాఫెస్ట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన పవన్
- వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలని పిలుపు
- విద్యార్థులను ఎదుర్కోవడం కష్టమన్న పవన్



**అమరావతి**

వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఏయూ శతాబ్ది ఉత్సవ మెగాఫెస్ట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజకీయంగా సరిగ్గా లేకపోతే తననైనా పక్కనపెట్టాలని సూచిం చారు. వైజ్ఞానికంగా, మేధోపరంగా దేశాన్ని అభివృద్ధిపథంలో - మిగతా3లో



## సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

- కేంద్రానికి స్టాలిన్ డిమాండ్
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆందోళన



## నౌకల్లోనే ఉండండి, బయటికి రావద్దు..

- హర్మూజ్‌లోని భారత నావికులకు కేంద్రం అడ్వయిజరీ
- భద్రతాకారణాల దృష్ట్యా ఇరాన్ దాని పరిసర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులు సున్నితమైన ప్రదేశాలకు దూరంగా ఉండాలి
- అవసరమైతే తప్ప బయటకు రావద్దు

## జగన్ మోహన్‌రెడ్డి మావిగన్ జోకర్

- 3 రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు
- వారసులం అని చెప్పుకునే జగన్, వైఎస్సార్ పేరు వాడుకున్నారు
- వైఎస్సార్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదు
- 'ఎక్స్' వేదికగా మండిపడ్డ షర్మిలా



**అమరావతి**

జగన్ మావిగన్ జోకర్ అయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు, సోదరి వైఎస్ షర్మిలా రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మూడు రాజధానుల పేరుతో రుషికొండను మింగేసిన జగన్, సొంతానికి ప్యాలెస్?లు కట్టుకున్నారని ఆరోపించారు. అధికారం దూరమవగానే మావిగన్ పేరిట కొత్త వాదన వినిపిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ వారసులం అని చెప్పుకునే జగన్ ఆయన పేరును వాడుకున్నారు తప్పిస్తే, ఆయన ఆశయాలకు వారసులు కాలేదని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే - మిగతా3లో

## బెంగాల్‌లో మళ్లీ అదే రిపీట్ అవుద్ది

- గత ఎన్నికల్లో జరిగిన ఆ అద్భుతం ఈ సారి భవానీపూర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం అవుతుంది
- "రాష్ట్రంలోని ప్రతికూల పరిస్థితులను ఓడించాలని బెంగాల్ ప్రజలు నిర్ణయించారు అని నేను చూశాను
- ఈ ఉత్సాహం, ఉత్తేజంలోనే బీజేపీ విజయం కనిపిస్తోంది.
- మమతా బెనర్జీ ప్రభుత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు





## లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడి

- 250 మందికిపైగా మృతి
- కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన వెంటనే లెబనాన్‌పై ఈ దాడులు
- తమ మిత్రపక్షాలపై కూడా దాడులు చేయకూడదని ఇరాన్ డిమాండ్ చేయగా.. ఇజ్రాయెల్ అంగీకరించలేదు

# వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు

- వైఎస్ చనిపోయిన సమయానికి ఎక్కడున్నారో జగన్ చెప్పాలి
- వైఎస్ చనిపోయారని తెలియకముందే జగన్ సంతకాలు సేకరించారు
- వైఎస్ మరణంపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు
- జగన్‌పై నిప్పులు చెరిగిన అచ్చెన్నాయుడు




**అమరావతి**

తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరించిన వ్యక్తి జగన్ అని మంత్రి అచ్చెన్నా యుడు మండిపడ్డారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మార్చుకుని ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశాడని దుయ్యబట్టారు. సీఎం పదవి కోసం బాబాయి వైఎస్ వివేకాను హత్యచేసిన విషయం చిన్నపిల్లాడిని అడిగినా చెబుతారన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు తన చెల్లి పాదయాత్ర ఎలా చేసిందో చూశామన్నారు. పార్టీ కోసం కష్టపడిన చెల్లెలికి ఆస్తిని కూడా ఇవ్వకుండా బయటకు పంపేసిన పరిస్థితి చూశామని ధ్వజమెత్తారు. " ఒక్క అవకాశమంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయానికి ఎక్కడున్నారో జగన్ చెప్పాలి. ఇతర రాష్ట్రాల్లో ఉండాల్సిన అవసరం జగన్‌కు ఎందుకో చెప్పాలి. వైఎస్ చనిపోయారని తెలియకముందే జగన్ సంతకాలు సేకరించారు. వైఎస్ మరణంపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు. వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో - మిగతా3లో




## స్త్రీలనే కాదు- పురుషులను కూడా అనుమతించని ఆలయాలున్నాయి

- శబరిమల అంశంపై సుప్రీంకోర్టులో మూడో రోజు కొనసాగుతోన్న విచారణ
- కేంద్రం తరఫున వాదనలు సమర్పించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా
- దేశంలోని కొన్ని ఆలయాల్లో పురుషులకు అనుమతి లేదని పేర్కొన్న కేంద్రం

# మళ్లీ తెరపైకి గ్రేటర్ రాయలసీమ

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి ప్రాంతీయ వాదం తెరపైకి వచ్చింది. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన టైమ్‌లోనే రాయలసీమ అస్తిత్వం అంటూ చర్చలు జరిగాయి. ఇప్పుడు గ్రేటర్ రాయలసీమ అంటూ మాజీమంత్రి మైసూరారెడ్డి మరోసారి స్లోగన్ అందుకున్నారు. నవ్యాంధ్రలో ఇప్పుడిప్పుడే రాజధాని వ్యవహారం ఒక కొలిక్కి వచ్చిందని అంతా అనుకుంటున్నారు. ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణా విడిపోయాక 2014 నుంచి 12 ఏళ్లుగా ఏపీ రాజధాని అంశం ప్రతి రోజు చర్చకు వస్తోంది.ఇప్పుడు అమరావతి రాజధానిగా పార్లమెంట్ ఉభయసభలు లైన్ క్లియర్ చేసినా..వైసీపీ మాత్రం మావిగన్ స్లోగన్ బలంగా వినిపిస్తోంది. ఏపీ రాజధానిగా అమరావతికి హోదా దక్కిందన్న సంతోషం దక్కిందో లేదో..వైసీపీ క్యాపిటల్ ఫైట్‌కు తెరలేపింది. సరే అది ఎప్పటికీ ఉండే ముచ్చటే అనుకుంటే..సీనియర్ రాజకీయ నేత మాజీమంత్రి మైసూరారెడ్డి ఒక బాంబు పేల్చారు. ఏపీలో రాజధాని పరిణామాలు, రాజకీయాలు చూస్తుంటే గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం తప్పదని అనిపిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఏపీలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన సమయంలో ఆనాటి కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామకృష్ణన్ కమిషన్ చేసిన సిఫార్సులను గుర్తు చేశారు. అమరావతి ప్రాంతాన్ని కానీ విజయవాడ గుంటూరును కానీ రాజధానిగా ఎంపిక చేయొద్దని శివరామకృష్ణన్ కమిషన్ కీలక సూచనలు చేసిందంటున్నారు. దొనకొండ దగ్గర ఏకంగా 70 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కూడా కమిషన్ చెప్పిందన్నారు. అంతే కాదు రాజధాని నిర్మాణం కోసం వ్యవసాయ భూములను తీసుకోవద్దని ప్రైవేట్ భూములు అంతకంటే తీసుకోవద్దని కమిషన్ చెప్పిందంటున్నారు.కానీ 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పట్టుబట్టి మరీ వ్యవసాయ భూములు, పైగా ముంపు ప్రాంతం అయిన అమరావతిని ఎంపిక చేశారని మైసూరారెడ్డి విమర్శించారు. మావిగన్ పేరుతో జగన్ కొత్త ప్రతిపాదనలు చేయడం మరింత బాధాకరం అన్నారు. నాడు అమరావతికి ఓకే చెప్పి..ఆ తర్వాత మూడు రాజధానుల నినాదాన్ని ముందుకు తెచ్చారన్నారు. ఇప్పుడు మావిగాన్ అంటూ అర్థం పర్దం లేని మాటలు ఎందుకు అంటూ మండిపడ్డారు. శివరామ కృష్ణన్ కమిషన్ వద్దు అన్నచోటే ఈ ఇద్దరు నాయకులు రాజధాని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఈపాటికే గ్రేటర్ రాయలసీమ ఉద్యమాన్ని ప్రారంభించాల్సి ఉందని, వయసు కారణంగా ఆగిపోతున్నానని అంటున్నారు. కానీ రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై యువత స్పందించాలని వారు గ్రేటర్ రాయలసీమ నినాదంతో ఉద్యమించాలని మైసూరారెడ్డి పిలుపు




ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది.గ్రేటర్ రాయలసీమ డిమాండ్ కొత్తేమీ కాదు. ఏపీ, తెలంగాణ విభజన సమయంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ రాయల తెలంగాణ కావాలని సోనియా గాంధీకి విన్నవించారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలను తెలంగాణతో కలిపితే అది ఒక బలమైన రాజకీయ శక్తిగా మారుతుందని ఆయన కోరారు. ఇక బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి లాంటి వాళ్లు ప్రత్యేక రాయలసీమ అంటూ దీక్షలు కూడా చేశారు. రాయలసీమ హక్కులు, నీళ్లు, నిధులు అంటూ కొన్నాళ్లు హడావుడి చేసి సైలెంట్ అయిపోయారు. గ్రేటర్ రాయలసీమ అంటూ మైసూరారెడ్డితో పాటు గంగుల ప్రతాప్‌రెడ్డి వంటి నేతలు గతంలోనే తెరమీదకు తెచ్చారు.ఆంధ్రప్రదేశ్ పర్యాటకంఒకప్పటి రాజధాని కర్నూలుతో పాటు మొత్తం రాయలసీమ ప్రాంతానికి ఇప్పటికీ అన్యాయం జరుగుతుందని చెబుతున్న నేతలు..కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు దక్షిణ కోస్తా జిల్లాలైన నెల్లూరు, ఒంగోలు జిల్లాలను కలిపి గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం చేయాలన్నది వీరి ప్రధాన డిమాండ్. 2014లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కూడా కొందరు సీమకు అన్యాయం జరుగుతోందని ఆందోళనలు చేపట్టారు. కానీ, 2019 నుంచి 2024 వరకు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో ఈ గళం పూర్తిగా మూగబోయింది. ఆ సమయంలో రాయలసీమ గురించి ఏ ఒక్కరూ నోరు మెదపలేదు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా..ఓ వైపు అమరావతికి చట్టబద్ధత దక్కిన వేళ..గ్రేటర్ రాయలసీమ నినాదాన్ని పొలిటికల్ స్క్రీన్‌పైకి తేవడం ఆసక్తికరంగా మారింది.

# మామిడి రైతులపై యుద్ధ ప్రభావం

**విజయవాడ :** భారత్‌లో మామిడి సీజన్ ప్రారంభమైందంటే ఎగుమతిదారులలో ఎంతో ఉత్సాహం కనిపిస్తుంది. కానీ, 2026 ఏప్రిల్ నెలలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పశ్చిమాసియాలో ముఖ్యంగా ఇరాన్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా భారతీయ మామిడి ఎగుమతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. మేలైన రకాలపై ఆల్ఫాన్సో, కేసర్, మన తెలుగు రాష్ట్రాల్లోప్రసిద్ధి చెందిన బంగినపల్లి వంటి రకాల ఎగుమతులకు ఈ యుద్ధం పెద్ద అడ్డంకిగా మారింది. రెండు నెలలుగా కొనసాగుతున్న యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించింది. దీనికి తోడు ఎర్ర సముద్రంలో నెలకొన్న అలజడుల వల్ల ప్రధాన షిప్పింగ్ లైన్లు తమ నౌకలను కేప్ ఆఫ్ గుడ్ హోప్ మీదుగా మళ్లించాల్సి వస్తోంది. ఈ మార్పు వల్ల ప్రయాణం కాలం విపరీతంగా పెరగడమే కాకుండా ఓడరేవుల్లో రద్దీ పెరిగి కంటైనర్లు సకాలంలో తిరిగి రావడం లేదు. మామిడి వంటి త్వరగా పాడైపోయే పండ్ల రవాణాకు రీఫర్ అని పిలిచే రిఫ్రిజిరేటెడ్ కంటైనర్లు అత్యవసరం. ఈ కంటైనర్లలో ఉష్ణోగ్రతను కచ్చితంగా 11 నుంచి 18 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంచాలి. భారత్ సొంతంగా ఈ రీఫర్ కంటైనర్లను తయారుచేయదు. మనం పూర్తిగా అంతర్జాతీయ షిప్పింగ్ లైన్లపైనే ఆధాపడుతున్నాం. యుద్ధం కారణంగా ఈ కంటైనర్ల రాకపోకలు మందగించడంతో ప్రస్తుతం మార్కెట్‌లో వీటి కొరత తీవ్రంగా ఉంది. యుద్ధం కారణంగా రవాణా రంగంపై పడిన ఆర్థిక భారం సామాన్యులనుగ్ర్భాంతికి గురి చేస్తోంది. గల్ఫ్ దేశాలకు వెళ్లే సముద్ర రవాణా ఛార్జీలు కొన్ని మార్గాల్లో ఏకంగా 8 రెట్లు పెరిగాయి. యుద్ధం ఉన్న ప్రాంతాల గుండా ప్రయాణించే నౌకలపై బీమా ఛార్జీలు, అదనపు పన్నులు భారీగా పెరిగాయి. కేవలం మార్చి నెలలోనే రీఫర్ కంటైనర్ల ఛార్జీలు వెయ్యి డాలర్ల వరకు పెరిగాయి. కొన్ని మార్గాల్లో సుమారు నాలుగువేల డాలర్ల వరకు అదనపు పన్నులు విధిస్తున్నారు. ఇది సాధారణ రవాణా ఖర్చు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. ప్రపంచ మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రమగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పండే మామిడిలో 44 శాతం అంటే సుమారు 20.68 మిలియన్ టన్నులు భారత్ నుంచే వస్తున్నాయి. 2025



ఆర్థిక సంవత్సరంలో భారత్ 56.5 మిలియన్ డాలర్ల విలువైన 29,938 టన్నుల తాజా మామిడి ఎగుమతి చేసింది. మన ఎగుమతుల్లో 40 శాతం నుంచి 45 శాతం వాటా గల్ఫ్ దేశాలదే. ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఉండే పీక్ సీజన్‌లో ఎగుమతిదారులకు ఇప్పటికే భారీ ఆర్డర్లు ఉన్నాయి. మామిడి పండు కోసిన తర్వాత కేవలం 28 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది. సముద్ర మార్గంలో ప్రయాణ కాలం పెరగడం వల్ల పండ్లు గమ్యస్థానానికి చేరే లోపే పాడైపోయే ప్రమాదం ఉంది. దీని వల్ల ఎగుమతిదారులు విమాన రవాణాను ఎంచుకోవాల్సి వస్తోంది. సముద్ర రవాణా ఖర్చు కేజీకి 50 నుంచి 80 రూపాయలు. విమాన రవాణా ఖర్చు కేజీకి 240 రూపాయల నుంచి 300 రూపాయలు. విమాన రవాణా దాదాపు ఐదు నుంచి ఆరు రెట్లు ఖరీదైనదిగా కావడంతో ఎగుమతిదారుల లాభాలు తగ్గిపోతున్నాయ. ఈ సంక్షోభం కేవలం ఎగుమతిదారులకే పరిమితం కాలేదు. మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని రైతులకు కూడా ఇది పెద్ద దెబ్బ. ఎగుమతులు నిలిచిపోతే, ఆ నిల్వలన్నీ స్థానిక మార్కెట్‌కు మళు ్లతాయి. దీని వల్ల దేశీయంగా మామిడి ధరలు భారీగా పడిపోయి రైతులకు కనీస పెట్టబడి పోటీని ఎదుర్కోవడంలో కూడా భారత్ వెనుకబడే అవకాశం ఉంది.ఈ సమస్య కేవలం మామిడికే పరిమితం కాలేదు. అరటి, ద్రాక్ష, ఉల్లిపాయలు, సీ ఫుడ్ వంటి త్వరగా పాడైపోయే వస్తువులపై కూడా ఈ ప్రభావం పడింది. ముంబైలోని జీఎన్పీటీ ఓడరేవులో వందలాది కంటైనర్లు నిలిచిపోయాయి.

## కులరాజకీయాలు....
## పెరుగుతున్న ఒత్తిడి

**నెల్లూరు :** రాష్ట్ర రాజకీయాల్లో సామాజిక వర్గాల ప్రభావం రోజు రోజుకు పెరుగుతోంది. ఒకప్పుడు పార్టీల అంతర్గత వ్యవహారాలుగా ఉన్న కుల ఆధారిత నిర్ణయాలు ఇప్పుడు బహిరంగ చర్చలకు వస్తున్నాయి. ప్రజలు కూడా తమ వర్గాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారు, ఏ మేరకు అవకాశాలు కల్పిస్తున్నారు అనే విషయాలను నేరుగా ప్రశ్నించే స్థాయికి వచ్చారు. ఇది రాజకీయ వ్యవస్థలో ఒక పెద్ద మార్పుగా భావించవచ్చు.ఇప్పటి వరకు రాజకీయ పార్టీలు టికెట్ల కేటాయింపులో సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకున్నప్పటికీ, అది ఎక్కువగా పార్టీ లోపలే పరిమితమయ్యేది. సమాజంలో ఉన్న పరిస్థితులను బట్టి కొన్ని వర్గాలకు ఎక్కువ అవకాశాలు, మరికొన్ని వర్గాలకు తక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతూ వచ్చేది. అయితే, ఈ అసమానతలను చాలా వర్గాలు సహజంగా అంగీకరించేవి. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారుతోంది.ఉమ్మడి అనంతపురం జిల్లాలో బోయ సమాజం పెద్ద సంఖ్యలో ఉంది. ఈ వర్గం చాలా కాలంగా ఎస్టీ హోదా కోసం డిమాండ్ చేస్తోంది. అదే విధంగా చిత్తూరు జిల్లాలో రెల్లి సమాజం గణనీయంగా ఉంది. వీరు వ్యవసాయం, సంప్రదాయ వృత్తులతో జీవనం సాగిస్తూ ఉన్నప్పటికీ, రాజకీయంగా తగిన గుర్తింపు లేదని భావిస్తున్నారు.ఇక ఉమ్మడి కృష్ణా జిల్లా లో వైశ్య వర్గం కూడా ఇప్పుడు రాజకీయంగా చైతన్యం పొందుతోంది. తమకు తగిన ప్రాతినిధ్యం లేదని భావిస్తూ వారు కూడా తమ డిమాండ్లను బలంగా వినిపిస్తున్నారు. తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి జిల్లాల్లో కేవలం కాపు వర్గం మాత్రమే కాకుండా, ఇతర సామాజిక వర్గాలు కూడా గణనీయంగా ఉన్నాయనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది.ఇలా ప్రతి జిల్లాలోనూ కొన్ని వర్గాలు తమకు సరైన అవకాశాలు లభించడం లేదని భావిస్తున్నాయి. ఇప్పటి వరకు నియోజకవర్గాల సంఖ్య పరిమితంగా ఉండటం, పోటీ తీవ్రంగా ఉండటంతో ఈ అసంతృప్తి అంతగా బయటకు రాలేదు. కానీ పరిస్థితులు మారుతున్నాయి. త్వరలో జరిగే నియోజకవర్గాల పునర్విభజన కారణంగా సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. దీంతో ప్రతి వర్గం తమకు ఎక్కువ ప్రాధాన్యం కావాలని కోరుతోంది.ముఖ్యంగా మండలాలు, పట్టణ స్థాయిలో నాయకత్వం వహిస్తున్న సామాజిక వర్గాల నేతలు ఈ డిమాండ్లను ముందుకు తెస్తున్నారు. ఇది క్రమంగా రాష్ట్ర స్థాయిలో పెద్ద చర్చగా మారుతోంది. అన్ని రాజకీయ పార్టీలపై ఈ ఒత్తిడి పెరుగుతోంది. ప్రతి వర్గాన్ని సంతృప్తి పరచాల్సిన అవసరం ఏర్పడుతోంది.ఈ పరిస్థితుల్లో టికెట్ల కేటాయింపు ప్రక్రియ పార్టీలకు పెద్ద సవాల్‌గా మారే అవకాశం ఉంది. సమతుల్యత పాటించకపోతే అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉంది. అందుకే ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక నిజంగా కత్తిమీద సాములా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

వస్తుందన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు ప్రజల భూమిపై కన్నేశారని మండిపడ్డారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని, పట్టా పుస్తకంపైన జగన్ ఫొటో వేసుకున్నారని గుర్తు చేశారు. ఆస్తి మీదైతే– ఫొటో ఆయనది ఉండేదని అన్నారు. గత పాలకులు చేసిన అక్రమాలు, పాపాలు ఇప్పటికీ ఇంకా వెంటాడుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. గత పాలకులు చేసిన పనులు చూస్తే మతిపోయిందని, నూటికి 90 శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మీకు భూ హక్కు ఇచ్చే బాధ్యత తీసుకోవాలని అప్పుడే సంకల్పించినట్లు చంద్రబాబు తెలిపారు. 1.12 కోట్ల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. 16,816 గ్రామాలు రీ సర్వే చేయాలన్నారు. ఇప్పటికే 21.23 లక్షల కొత్త పాస్ పుస్తకాలు ప్రజలకు ఇచ్చామని తెలిపారు. జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంకా 80 లక్షల పాస్ పుస్తకాలు ఇవ్వాలని చంద్రబాబు వివరించారు.

## వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు

-మొదటిపేజీ తరువాయి

బొత్సనే చెప్పారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి జగన్ కారణమనే అనుమానం వస్తోంది. పదవి కోసం తల్లి, చెల్లి, బాబాయ్, ఎవరినీ జగన్ వదలరని అందరికీ తెలుసు. జగన్‌ను సీఎం చేసేందుకు ఆయన చెల్లి ఎంతో కష్టపడింది. కష్టపడిన చెల్లిని ఇంటి నుంచి బయటకు గెంటేశారు. చెల్లికి సమాన వాటా ఇవ్వాలని చెబితే తల్లినీ బయటకు పంపిన వ్యక్తి జగన్" అని మంత్రి అచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. " వైఎస్ చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలి. వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా?. ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా?. రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు, మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్యసమాజంలో ఎవరూ ఇలాంటి పనిచేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే, ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకొని ఎలా ప్రవర్తించారో చూశాం."

## జగన్ మోహన్‌రెడ్డి 'మావిగన్' జోకర్

-మొదటిపేజీ తరువాయి

జగన్ సీఎం అయ్యి కూడా వైఎస్సార్ జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. బీజేపీకి దత్తపుత్రుడుగా ఎందుకు మారారు : వైఎస్సార్ వ్యతిరేకించినా బీజేపీకి దత్తపుత్రుడుగా ఎందుకు మారారని జగన్?ను నిలదీశారు. దళితులు, క్రిస్టియన్లపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకున్నారని ప్రశ్నించారు. వైఎస్సార్ ప్రజాప్రస్థానం పాదయాత్రకు నేటికి 23 ఏళ్లు అయ్యాయని వైఎస్ షర్మిలా గుర్తుచేశారు. 2003 ఏప్రిల్ 9న చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు 1457 కిలోమీటర్లు వైఎస్సార్ పాదయాత్ర చేపట్టారని తెలిపారు. వైఎస్సార్, కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోనే కాదు, దేశంలోనూ అధికారంలో తెచ్చిన ఒక శాశ్వత జ్ఞాపకంగా ఉండిపోయారన్నారు."ా= ఐడియాలజీ కాంగ్రెస్?తోనే సాధ్యమని పేర్కొన్నారు.

**వైఎస్సార్ ట్యాగ్ లైన్ వాడుకోవడం తప్పిస్తే**

మాట తప్పం, మడమ తిప్పం అనే వైఎస్సార్ ట్యాగ్ లైన్ వాడుకోవడం తప్పిస్తే జగన్ చేసిందేమిటని షర్మిలా నిలదీశారు. పూర్తిగా మద్యనిషేధం విధిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఓన్లీ క్యాష్ అంటూ కల్తీ మద్యం అమ్మడం మాట తప్పడం కాదా అని విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. వైఎస్సార్ హయాంలో మొదలైన ఉపాధిహామీ పథకం ఇప్పుడు నిర్వీర్యం అవుతుంటే జగన్ నోరు మెదపకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని 'ఎక్స్' వేదికగా షర్మిల ప్రశ్నించారు.

**సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్**

అలాగే సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన ప్రతీ పథకం ప్రజల కష్టం కన్నీళ్ల నుంచి పుట్టిందే అని వైఎస్ షర్మిలా తెలిపారు. ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ పక్కా ఇళ్లు, పావుల వడ్డీకే రుణాలు, 108/104 అంబులెన్స్ సేవలు ఇలా ప్రతీది ఒక చరిత్ర అని వెల్లడించారు. మిగతా రాష్ట్రాలకు ఆనాడు వైఎస్సార్ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. వైఎస్సార్ ఐడియాలజీ బ్రతికి ఉంది కేవలం కాంగ్రెస్ పార్టీలోనే అన్నారు. మహానేత ఆశయాలు మళ్లీ కాంగ్రెస్?తోనే సాధ్యం అన్నారు.

## దేశాన్ని నడిపించే వారే నిజమైన హీరోలు

-మొదటిపేజీ తరువాయి



నడిపించిన మహనీయులనే నిజమైన హీరోలుగా యువత గుర్తించాలని పవన్ కల్యాణ్ సూచించారు. విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల మెగా కల్చరల్ ఫెస్ట్‌లో పవన్ ప్రసంగించారు. చదువులు పూర్తి చేసుకున్న యువత వ్యవస్థల్లో మార్పు తీసుకువచ్చే బలమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.

'దేశాన్ని మార్చే భావితరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే నేను రాజకీయాల్లోకి వచ్చా. చరిత్ర చదివినప్పుడు, భగత్‌సింగ్ గురించి తెలుసుకున్నప్పుడు దేశం కోసం ఎంతమంది చనిపోయారో తెలుసుకుంటే మనకు స్వార్థంగా ఉండాలనిపించదు. చాలా బాధ్యతగా భావితరాల కోసం పని చేయాలి. అందరూ రాష్ట్రం ఏమైపోతుందోనని భయపడుతున్నప్పుడు ఇక్కడి బిడ్డల కోసం, చెల్లెమ్మల భవిష్యత్తు కోసం నిలబడ్డా. గెలుస్తామో, ఓడతామో తర్వాత విషయం పొలిటికల్‌గా పవన్ కల్యాణ్ సరిగా పని చేయకపోతే పక్కన పెట్టేయండి. యువత నేరుగా రాజకీయాల్లోకి రాకపోయినా ఒక భావజాలాన్ని పెంపొందించుకోవాలి. అది సక్రమంగా ఉండాలి. లేకపోతే ఒక తరమే నాశనమైపోతుంది. 1970, 1980ల్లో సాధ్యంకాని భావజాలాన్ని నమ్మి చాలా మంది అడవుల్లో చనిపోయారు. అది నాకు చాలా బాధ కలిగించింది. ఈ విషయం 2014లో అయితే చెప్పేవాణ్ని కాదు. ఇప్పుడు నలిగి, దెబ్బతిని మాట్లాడుతున్నా. మనం కలిసే వ్యక్తుల్లో అందరూ నచ్చకపోవచ్చు. వారిలో మంచినే తీసుకోండి'. –పవన్? కల్యాణ్?, ఉపముఖ్యమంత్రి

అరాచక ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం కన్నా విద్యార్థులను ఎదుర్కోవడమే కష్టమని పవన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థుల వద్ద తెలివి కాకుండా మనసే వాడతానన్నారు. దేశాన్ని మార్చే భావితరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు పవన్ చెప్పారు. యువత నేరుగా రాజకీయాల్లోకి రాకపోయినా ఒక భావజాలాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మన ఆలోచనలు, చర్యలే భవిష్యత్తును నిర్ణయిస్తాయి: దేశం ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంతో వెళ్తుండగా, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం కొత్త ఆవిష్కరణలు, ఆలోచనలతో పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తుంని పవన్? అన్నారు. మన భవిష్యత్తును పరిస్థితులు కాదు, మన ఆలోచనలు, చర్యలే నిర్ణయిస్తాయన్నారు. యువత విజ్ఞానం, ఆలోచనలు సామాజిక సమస్యల పరిష్కార మార్గాలుగా రూపాంతరం చెందాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించిన ఆయన వారితో ఫొటోలు దిగారు. కార్యక్రమంలో ఏయూ వీసీ రాజశేఖర్, ఫెస్ట్ నిర్వాహకులు విజయ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సాయినాథునికి విశేష పూజలు

## - ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు

## - ఆలయ అభివృద్ధికి సహకరించండి



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 9

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

### ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తొండూరు తహసీల్దార్ గా మధురవాణి బాధ్యతల స్వీకరణ



తొండూరు కదిలించే వార్త ఏప్రిల్ 09 : మండల కేంద్రమైన తొండూరు రెవెన్యూ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ గా జీవి మధురవాణి బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో కలసపాడు నుంచి తొండూరు రెవెన్యూ కార్యాలయానికి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ నేను తహసీల్దారుగా ఉన్నంతకాలం రైతులకు,విద్యార్థులకు,ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విధాలా సహకరిస్తారని తెలిపారు. గ్రామాల్లో సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

# ఎండలు తీవ్ర రూపం - ఉక్కపూతతో ప్రజలు

## - ఉష్ణోగ్రతలు 40లీజ దాచుతుండడం



తొండూరు కదిలించే వార్త



ఏప్రిల్ 09 :ఎండలు తీవ్రత ఉన్నటువంటి నేపథ్యంలో ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. దీంతో పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి.35 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోద వుతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. ఎండవేడిమిని తట్టుకునేందుకు కొందరు గొడుగులు వేసుకుని.. మరికొందరు మహిళలు చున్నీలు,చీర కొంగులను పైన కప్పుకొని రాకపోకలు సాగిస్తున్నారు. ఎండల తీవ్రతతో విజయనగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 3.30 గంటల వరకు రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఫుట్‌పాత్ వ్యాపారులు సైతం ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకూ,సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ఏప్రిల్,మే,జూన్ నెలల్లో ఎండలు తీవ్రంగా ఉంటాయని,ఈ మేరకు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మధ్యాహ్నం 4 గంటల తరువాత క్రమేణా ఉష్ణోగ్రతలు తగ్గినా,వేడి మాత్రం రాత్రి వరకూ కొనసాగుతుందని అంటున్నారు. పిల్లలు,గర్భిణిలు, బాలింతలు, వృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధి గ్రస్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ కఠినంగా అమలు చేయాలి

## - న్యాయవాదులపై దాడి చేసే వారిని కఠినంగా శిక్షించాలి

## - ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి నేషనల్ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్



కడప ఏప్రిల్ 9 కదిలించే వార్త

అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అనేది చాలా కఠినంగా ఉండాలని, అప్పుడే న్యాయవాదులకు రక్షణ ఉంటుందని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ చట్టాన్ని, న్యాయాన్ని రక్షించే న్యాయవాదులకు రక్షణ లేకుంటే న్యాయ వ్యవస్థ ఎలా నడుస్తుంది అని అన్నారు. రెండు రోజుల క్రితం అన్నమయ్య జిల్లా కె. వి పల్లి మండలం వడ్డిపల్లిలో న్యాయవాది ఎల్లయ్యను దుండగులు హత్య చేయడం, అలాగే ఈనెల 6వ తేది బద్వేల్ బార్ అసోసియేషన్ న్యాయవాది బొల్లు భాస్కర్ ఇంటిపై దాడి చేయడం లాంటి సంఘటనలు మాత్రమే కాకుండా గతంలో కూడా దాడులు పలు చోట్ల న్యాయవాదులపై జరిగాయని పేర్కొన్నారు. ఇలా భద్రత, రక్షణ లేకుండా ఉంటే త్వరలో న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా కోర్టుకు హాజరు కాకుండా విధుల భహిస్కరణ చేయడం తథ్యం అని అన్నారు. ఆలా చేస్తే ఎన్నో కేసులు పెండింగ్ లో ఉండి కేసుల పరిస్కారం కాకుండా మరింత ఆలస్యం అవుతుంది అని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని ప్రవేశపెట్టి వెంటనే కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాధులను కొట్టిన, దూసించిన, ఏ చిన్నపాటి దాడి జరిగినా వెంటనే దుండగులను చాలా కఠినంగా శిక్షించడానికి పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు.

# పులివెందుల టీడీపీ కార్యాలయంలో క్యాడర్ తో సమీక్ష సమావేశం

## - పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత

## - పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి





**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 9**

పులివెందుల నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం పార్టీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలతో ఇంచార్జ్ బీటెక్ రవి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి చేరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో,నిలిచిపోయినపనులను,త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు, తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండి, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా , మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, నల్ల గారి భాస్కర్ రెడ్డి, ఆక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ టిడిపి శ్రేణులు కార్యకర్తలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కొండంత భరోసా:

## - తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 9**







పులివెందుల నియోజకవర్గంలోని 48 మంది బాధితులకు మంజూరైన రూ. 68,99,628/- (అరవై ఎనిమిది లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయలు) విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తుంగభద్ర ప్రాజెక్టు హెచ్‌ఎల్‌సీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పంపిణీ చేశారు. గురువారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పేదల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దకొడుకులా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి సిఫార్సుతో బాధితులకు ఈ ఆర్థిక సాయం అందిందని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి పేదవాడిని ప్రభుత్వం ఆదు కుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. తమకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబుకి, బీటెక్ రవి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు టిడిపి నాయకులు కార్య కర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

## - పులివెందుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ అందుబాటులో ఉంటా

## - ప్రజాదర్బార్లో బిటెక్ రవి





**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 9**

పులివెందుల టీడీపీ కార్యాలయంలో గురువారం 'ప్రజా దర్బార్' కార్యక్రమం బీటెక్ రవి అధ్యక్షతన నిర్వహించగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల విన్నపాలను స్వయంగా స్వీకరించాను. సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ,గత ఐదేళ్ల కాలంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించి, వారికి మెరుగైన సేవలందించడమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం.అని, ప్రజల నుండి అందిన అర్జీలపై తక్షణమే స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపేందుకు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకమైన పాలనను అందిస్తామని మీకు భరోసా ఇస్తున్నాను. మీ కష్టసుఖాల్లో తోడుంటూ, పులివెందుల నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను.అని భరోసా ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం...

## - ఈ నెల 14 న అంబేద్కర్ 135 వ జయంతి సందర్బంగా పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం...

## - ఏఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్య...

**కడప ఏప్రిల్ 9 కదిలించే వార్త**




భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారత అభివృద్ధి మలుపులో కీలకంగా వ్యవహరించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఏఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్య పిలుపునిచ్చారు. కమలాపురం లోని పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబయ్య మాట్లాడుతూ భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా దేశంలో వుండాల్సిన చట్టాలను, పౌరుల కు వుండాల్సిన హక్కుల పై తన మేధస్సుతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించ్ష?దన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న అంబేద్కర్ భారత దేశంలో దారుణమైన కుల వివక్షత పైన, ఇక్కడ జరుగుతున్న ప్రజల మధ్య దారుణమైన అసమానాథలపై న పరిస్కారమార్గాలకు పునాది వేశాదన్నారు. ఆయన అడుగుజాఢల్లో విద్యార్థులంగా మనమంతా వెళ్లాలాలన్నారు. ఆయన ఆశయాలకు, ఆదర్శలను తీసుకొని భవిష్యత్ తరాలకు మంచి సమాజన్ని ఇచ్చే విధంగా మనంతా ఆయన ఆలోచన విధానాన్ని అధ్యయనం చేయాలని, అందుకు అనుగుణగా విద్యార్థి లోకం ముందుడాలన్నారు. ఈ నెల 14 న జరిగే అంబేద్కర్ 135వ జయంతి ఉత్సావాలను ఘనంగా జరుపుకోవాలని ఓబయ్య పిలుపునిచ్చారు.

# భిక్షాటన రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

## - అర్బన్ సీఐ కె.శ్రీరామ్

**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 09:**



పులివెందుల పట్టణాన్ని భిక్షాటన రహితంగా మార్చడమే లక్ష్యంగా మున్సిపల్ కార్పొరేషన్ మరియు మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహం సేవలు అభినందనీయమని పులివెందుల టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీరామ్ కొనియాడారు.?గురువారం జయమ్మ కాలనీ, ముద్దనూరు రోడ్డులోని నిరాశ్రయుల వసతి గృహాన్ని సీఐ శ్రీరామ్ తన సిబ్బంది శ్రీనివాసులు,రామాంజనేయులుతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన అక్కడ ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడి వారికి అందుతున్న భోజన,వైద్య సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారికి స్వయంగా భోజనం వడ్డించారు.?ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూవీధుల్లో నివసించే నిరాశ్రయులను గుర్తించి వారికి ఆశ్రయం కల్పించడంలో నిర్వాహకురాలు శ్రీలక్ష్మి చేస్తున్న కృషిని అభినందించారు.రోడ్ల పక్కన పడుకునే వారిని చేరదీసి,వారికి గౌరవప్రదమైన జీవితాన్ని అందించడం సంతోషదాయకమని పేర్కొన్నారు.?వసతి గృహ నిర్వా హకు రాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (వీకర్ సెక్షన్స్) ఆధ్వర్యంలో ప్రస్తుతం 32 మంది నిరాశ్రయులకు వసతి,శుభ్రమైన ఆహారం కల్పిస్తున్నామని తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా నిరాశ్రయులు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని లేదా వసతి గృహానికి తీసుకురావాలని ఆమె ప్రజలను కోరారు.ఇక్కడ చేరడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని సహాయం కోసం 9908954607 ఫోన్ నంబర్ కు సంప్రదించాలని తెలియజేశారు.

# నిమ్మకాయల ధర అదరహో

## నాడు బస్తా రూ.300.. నేడు రూ.4,000

### - హర్షం వ్యక్తం చేస్తున్నరైతులు

### - ప్రోత్సహిస్తున్న ఉద్యాన శాఖ



వేముల కదిలించే వార్త ఏప్రిల్ 09:

గతంలో ఎన్నడూ లేనివిధంగా నిమ్మరైతు లాభాలను చవి చూస్తున్నాడు. ఎండల తీవ్రత, నిమ్మ సాగు తక్కువగా ఉన్న నేపథ్యంలో నిమ్మకాయల అ'ధర'హో అనిపిస్తున్నాయి. నాడు 25 కేజీల బస్తా రూ.300 ఉండగా నేడు రూ.4,000 పలుకుతోంది. ఓ పక్క వేసవి ఎండల తీవ్రత పెరిగి పోతుంటే మరో పక్క నిమ్మకాయలకు డిమాండ్ కూడా అనూహ్యంగా పెరుగుతోంది. దిగుబడులు తక్కువగా ఉన్న సమయంలో ధర పెరగడం రైతులను కాస్తంత నిరాశకు గురి చేసింది. అయితే ఉన్న పంటకు మంచి ధర దక్కింది చాలన్న సంతోషాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. దిగు బడులు తక్కువగా ఉండటం ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ పెరగడం ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఢిల్లీ, కలకత్తా, లక్నో, హైదరాబాదు, భూపాల్ వంటి నగరాలకు నిమ్మకాయలు ఎగుమతి అవుతుంటాయి.

### దిగుబడులు తగ్గుదల

జిల్లా పరిధిలో సాగు చేసిన నిమ్మ పంటకు తెగుళ్లు, వాతావరణం దృష్ట్యా కాయ సైజులో కాపు తగ్గిందని రైతులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో కాపు బాగానే వచ్చిందని, ఎకరాకు 5టన్నుల వరకు రాగా తెగుళ్లు ఉన్న చోట 4టన్నుల వరకు దిగుబడి వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

### ఉపాధి హామీ పథకం కింద..

ఉపాధి హామీ పథకం కింద ఉద్యాన పంటలకు ప్రోత్సాహం లభించడంతో రైతులు మళ్లీ నిమ్మ సాగు వైపు మొగ్గు చూపారు. 100 శాతం సబ్సిడీతో ఎకరాకు 110 నిమ్మ చెట్లు ఏడాదికి రూ.48వేలు చొప్పున మూడేళ్ల పాటు నిధులు మంజూరు చేస్తోంది. రైతు మరో రూ.50వేలు వరకు అదనంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. నిమ్మ సాగులో రైతులు మూడేళ్ల పాటు అంతర్ పంట సాగు చేసుకునేలా ఉద్యానశాఖ ప్రోత్సహిస్తోంది. 5 ఏళ్ల తరువాత మాత్రమే దిగుబడి వస్తుంది. ఈ ఏడాది ప్రభుత్వం ఉద్యాన పంటలకు ప్రోత్సాహం కల్పించడంతో పండ్ల తోటల సాగుపై దృష్టి సారించారు.

## నవ్య సాయి ప్రాజెక్టులో పెట్టుబడులు పెట్టండి కోటీశ్వరులు కండి

### - వ్యవస్థాపక అధ్యక్షులు సాన నారాయణరెడ్డి



కడప ఏప్రిల్ 9 కదిలించే వార్త నవ్యసాయి ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్‌లో పెట్టిన పెట్టుబడికి తగిన ప్రతిఫలం లభిస్తుందన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని సంస్థ చైర్మన్ సాన నారాయణరెడ్డి, డైరెక్టర్ దాచేపల్లి శ్రీనపివాస్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా వారు ఆశించిన మేరకు లాభాలు అందించే ఏకైక సంస్థ నవ్యసాయి ప్రాజెక్టు లిమిటెడ్ అన్నారు. పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఎలాంటి అనుమానాలు, సందేహాలు లేకుండా పెట్టి సంస్థ పురోగతితోపాటు తాము ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని వారు తెలియజేశారు. చివరగా సంస్థ ప్రతినిధులు వివిధ అంశాలను వివరిస్తూ పెట్టుబడుల దారుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో నవ్యసాయి ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధులు శ్రీనివాస నాయక్, ఇనాయతుల్లాతోపాటు పలువురు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు.

## బదిలీగా వెళుతున్న 16 మందికి

## ఘనంగా సన్మానం. వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్.



కదిలించే వార్త ధర్మవరం ఏప్రిల్ 9

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలోని వన్ టౌన్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న 16 మందికి బదిలీలు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు 16 మందిని రిలీవ్ చేయడంతో పాటు, వారి సేవలను గుర్తించి, వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై ఉమాదేవి అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ఘనంగా సన్మానించారు. తదుపరి బదిలీ నియామక పత్రాలను పంపిణీ చేశారు. 16 మంది వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వివిధ రకాలుగా సేవలు అందించడం పట్ల వారందరినీ కూడా సీఐ , ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో 11 మంది జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బదిలీ కావడం జరిగింది. వీరందరికీ కూడా వీరు చేసిన సేవలను గుర్తించి ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి రూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో 8 మంది బదిలీ కాగా వారు చేసిన సేవలను గుర్తించి, వారిని ఘనంగా సన్మానించి బదిలీ నియామక పత్రాలను పంపిణీ చేశారు.





కుందుర్తి కళ్యాణదుర్గం కదిలించే వార్త ఏప్రిల్ 9 కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు గురువారం పూలమాలవేసి ఆయన చేసిన మంచి పనులను గ్రామ ప్రజలకు తెలియపరిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 69 సంవత్సరంలో సెల్ఫ్ ఈ ఎన్ దేశం నుండి కరువు అల్లాడుతున్న అనంతపురం జిల్లాలో అడుగుపెట్టి జిల్లా ఆ మహానుభావుడు ఆర్డిటి అనే సామాజిక సేవా సంస్థ ను స్థాపించారని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజలకు తెలియపరిచారు గత 50 సంవత్సరాలుగా ఏపీ రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల్లో విద్యా గాని మరియు పేద ప్రజలకు హాస్పటల్ పరంగా గాని సామాజిక చైతన్య పరంగా ఇలా ఏ ప్రాంతానికి ఏ సామాజిక వర్గానికి ఏమీ కావాలో ప్రణాళికలను రచించి అంచ అంచెలుగా సేవలను అందించారు అనంతపురం జిల్లా పేద ప్రజలకు ప్రత్యక్షంగా దేవుడిగా నిలిచిన ఆ మహానుభావుడు ఫాదర్ పెరర్ గత ఏడాది కాలం పాటు సమస్త పేరిట ఎఫ్ సి ఆర్ ఏ ప్రకారం రెన్యువల్ చేయాలన్న ప్రజా ఉద్యమం తో కేంద్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మాట్లాడి రెన్యూవల్ విషయంలో గట్టిగా పట్టు పట్టి రెన్యువల్ చేయించారు

# వైభవంగా యేని మీద గంగమ్మ విగ్రహ ప్రతిష్ట

### - విశేష పూజలు నిర్వహించిన ఎంపీ అవినాష్ రెడ్డి





సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 9

సింహాద్రిపురం మండలంలోని బిదినంచర్ల, చర్లోపల్లి, బోనాల, అంకేవారిపల్లి గ్రామాల సరిహద్దులలో వున్న శ్రీ "యేని మీద గంగమ్మ " స్వామి ప్రతిష్ట కార్యక్రమాలు గురువారం వైభవంగా కొనసాగగా జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక అతిధిగా పూజలలో పాల్గొన్నారు. సింహాద్రిపురం మండల పరిధిలోని బిదనంచర్ల గ్రామంలో నూతన హంగులతో నిర్మాణాన్ని పూర్తిచేసుకుని శ్రీ యేని మీద గంగమ్మ ప్రతిష్ట కార్యక్రమాలు వేద పండితుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన, కుంభాభిషేక మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగగా గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొని విశేష పూజల అనంతరం వేద పండితులు ఎంపీ అవినాష్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల ఆచార సాంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మంచి పరిణామం అని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో శుక్రవారం దేశవాళీ వృషభరాజములతో బండలాగుడు కార్యక్రమాలు నిర్వహించబడునని నిర్వాహకులు తెలియజేయగా మహా ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరైన భక్తజనానికి అన్న ప్రసాదాలను అందించారు .ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, సింహాద్రిపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, గ్రామస్తులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి.

### - విబిజీ రామ్ జీ ని రద్దు చేయాలి.

### - పాదయాత్రను జయప్రదం చేయండి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 09 మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి వెంకట రాములు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వ దాడిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 10 నుంచి 12 వరకు, అనంతపురం నుంచి బండ్లపల్లి వరకు పాదయాత్ర చేపట్టారని, ఆ పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ ప్రాంతీయ సహాయ కార్యదర్శి బ్రహ్మం, నాయకులు చాంద్ బాషా, సుభాహాన్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తీవ్రత- వడదెబ్బ పై అవగాహన కార్యక్రమం






లింగాల కదిలించే వార్త ఏప్రిల్ 9

లింగాల మండల కేంద్రమైన లింగాల మండలంలోని ఉపాధిహామీ కరువు పనికి వెళ్తున్నటువంటి కూలీలకు లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గురువారం వడదెబ్బ (సన్ స్ట్రోక్‌పై) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ కారణంగా కలిగే అనారోగ్య సమస్యలపై కూలీలకు వివరించారు.ఈ సందర్భంగా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి, వాటిని ఎలా తయారు చేసుకోవాలి, ఎప్పుడు ఉపయోగించాలి అనే విషయాలను ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఎండలో పని చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తరచుగా నీరు తాగుతూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఆరోగ్య నర్సులు, సమగ్ర ఆరోగ్య కేంద్ర నిర్వాహకులు, ఆశా కార్యకర్తలు పాల్గొని కూలీలకు అవగాహన కల్పించారు.

# పాదచారుల వేసవి తాపాన్ని తీర్చడం సామాజిక బాధ్యత

### - పట్టణంలో పలు చలివేంద్రాలను ప్రారంభించిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 9

బాటసారుల మరియు ప్రయాణికుల వేసవి తాపాన్ని తీర్చే చర్యలు సామాజిక బాధ్యత అని చలివేంద్రాల ఏర్పాటు సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో బహుజనులకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించే చర్యలలో భాగంగా వైకాపా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మోర్ సూపర్ మార్కెట్ వద్ద మరియు పార్నపల్లి బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాలను జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినిత్యం వందల సంఖ్యలో బాటసారులు, ద్విచక్ర వాహనదారులు, దినసరి కూలీలు, వృద్ధులు సంచరించే ప్రధాన ప్రాంతాలలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాల ఏర్పాటు మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కోడి రమణ, రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసిపి నాయకులు సోపాల వీర, పద్మనాభ రెడ్డి, రసూల్ మరియు ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తలనీలాల కార్యక్రమం.

## హాజరైన పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 09

వేంపల్లెలో గురువారం నాడు ఉర్దూషాదీ ఖానాలో టిడిపి కార్యకర్త ఎస్. అల్తాఫ్ తన కుమారులకు తలనీలాల కార్యక్రమానికి తన ఆహ్వానం మేరకు పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆల్తాఫ్ కుమారులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి కార్యకర్తల ఐకమత్యమే పార్టీకి మహాబలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల ఇంచార్జ్ అజ్జగుట్ట రఘునాథరెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, వేంపల్లె మండల కన్వీనర్ రామ్ ముని రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే), అలవలపాడు బాలస్వామి రెడ్డి, దేవస్థాన చైర్మన్ పివి రమణ, పసుపులేటి వీరభద్ర, భాస్కర్ రెడ్డి, మహమ్మద్, పట్టణ అధ్యక్షుడు వేమాకుమార్, గంగాధర్ రెడ్డి, దక్క రమేష్,తక్కల్ల షరీఫ్, మరియు టిడిపి కార్యకర్తలు, బంధుమిత్రులు పాల్గొని ఆశీర్వదించారు.

## తలనీలాల కార్యక్రమానికి హాజరైన బీటెక్ రవి





వేంపల్లి, కదిలించే వార్త ఏప్రిల్ 9

వేంపల్లి లో గురువారం నాడు ఉర్దూ షాదీ ఖానా నందు టిడిపి కార్యకర్త ఎస్. అల్తాఫ్ ఆహ్వానం మేరకు తన కుమారుల తలనీలాల కార్యక్రమానికి టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆల్తాఫ్ కుమారులను ఆశీర్వదిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి కార్యకర్తల ఐకమత్యమే పార్టీకి మహాబలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల ఇంచార్జ్ అజ్జగుట్ట రఘునాథరెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, వేంపల్లి మండల కన్వీనర్ రామ్ ముని రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే), అలవలపాడు బాలస్వామి రెడ్డి, దేవస్థాన చైర్మన్ పివి రమణ, పసుపులేటి వీరభద్ర, భాస్కర్ రెడ్డి, మహమ్మద్, వేమా కుమార్, గంగాధర్ రెడ్డి, దక్క రమేష్, రాహుల్, తక్కల్ల షరీఫ్, మరియు టిడిపి కార్యకర్తలు, బంధుమిత్రులు పాల్గొని ఆశీర్వదించారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మాజీ మేయర్ పాక సురేష్ కుమార్



కడప ఏప్రిల్ 9 కదిలించే వార్త

విజయవాడ తాడేపల్లి నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కడప నగర మాజీ మేయర్ పాక సురేష్ కుమార్ కలిశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఇతర అంశాలపై పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది.

## వైకాపా నాయకులను పరామర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి



లింగాల కదిలించే వార్త ఏప్రిల్ 9 లింగాలమండల పరిధిలోని తాతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త మాజీ సర్పంచ్ గవిరెడ్డి మల్లికేశ్వరరెడ్డిని గురువారం ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు.అలాగే పార్నపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు గొర్తిరాఘవయ్యను కూడా ఎంపీ అవినాష్ రెడ్డి పరామర్శించాడు ఇటీవల రామయ్య ఓపేన్ హార్ట్ సర్జరీ చేయిచుకున్నారు. అలాగే మండలంలోని ఎత్తిపోతల పథకాలకు సంబంధించి అధికారులతో ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు తాగు, నీటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే నీటిని విడుదల చేసి రైతులను, ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇడుపులపాయలో తాగునీటి పైప్ లైన్ కు మరమ్మతులు

### - జనసేన పార్టీ నాయకుడు పోతిరెడ్డి చలపతి



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 09 మండలంలోని ఇడుపులపాయ గ్రామంలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగిందని మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నాయకుడు పోతిరెడ్డి చలపతి తెలిపారు. పాపాగ్ని నది నుండి గ్రామానికి వచ్చే తాగునీటి పైపు లైన్ దెబ్బతినడంతో ఈ సమస్య ఏర్పడిందని చెప్పారు. ఈ సమస్యను గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు సమాచారం అందించేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ, తక్షణ స్పందన లభించలేదని తెలిపారు. దీనితో పైపు లైన్ మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు, తన ఆధ్వర్యంలో వర్కర్ల ద్వారా పనులు నిర్వహించబడినట్లు తెలిపారు. మరమ్మత్తులు పూర్తికావడంతో ప్రస్తుతం గ్రామంలో తాగునీటి సరఫరా పునరుద్ధరించబడిందని పోతిరెడ్డి చలపతి వెల్లడించారు.

# పెళ్లి సందడిలో తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 09 కడప జిల్లా, వేంపల్లి టిటిడి కళ్యాణమండపంలో గురువారం సింగం శివశంకర్ రెడ్డి, దుర్గా భవాని ల వివాహం ఘనంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరిమిరెడ్డి అమర్నాథ్ రెడ్డి,నామా వినయ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో దాంపత్య బంధం అన్నిటికంటే పవిత్రమైనదని, ఆ బంధానికి వివాహం చట్టబద్ధత,సామాజిక భద్రత కల్పిస్తుందని అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ జవహర్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు



చిత్తూరు కదిలించే వార్త 9 ఏప్రిల్

చిత్తూరులోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో., మర్యాదపూర్వకంగా కలిసి, దుశ్యాలవతో సన్మానించి., రాష్ట్రకార్యదర్శి చిన్న రాములు ఐఏఎస్SC సమస్యలపై, వారి అభివృద్ధికై చర్చించిన., జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ కుల వివక్ష లేకుండా జరగాలని కోరారుఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ బాబు. నాయకులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి గారూ! కొత్త పింఛన్లు ఎప్పుడిస్తారు?

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



**వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 09**

కొత్తగా అర్హులైన వారికి వృద్ధాప్య,వితంతు,దివ్యాంగుల పింఛన్లు ఎప్పుడు ఇస్తారని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గురువారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికి కూడా అర్హులైన కొత్తవారికి వృద్ధాప్య,వితంతు,దివ్యాంగుల పెన్షన్లు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 50 వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. వృద్ధాప్య,వితంతు పింఛన్లు వ్యక్తిగత పెన్షన్లు.కుటుంబ పెన్షన్లు కాదు.కుటుంబంలో ఒకరికే ఇస్తామనడం న్యాయం కాదు. కుటుంబంలో ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికి ఇవ్వడం న్యాయం అని తులసి రెడ్డి అన్నారు. మే నెల ఒకటో తేదీ నుంచైనా అర్హులైన కొత్తవారికి వృద్ధాప్య,వితంతు, దివ్యాంగుల పెన్షన్లు ఇవ్వాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు.

ఒక్కొక్క క్వార్టర్ కు 700 కోట్ల రూపాయల చొప్పున 9 టర్లకు కలిపి 6300 కోట్ల రూపాయలు విద్యా దీవెన లేక ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయి. అదేవిధంగా ఏడాదికి 1100 కోట్ల రూపాయలు చొప్పున రెండు సంవత్సరాలకు కలిసి 2,200 కోట్ల రూపాయలు వసతి దీవెన బకాయిలు ఉన్నాయి. రెండింటికి కలిపి 8500 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంటు బిల్లులు కట్టలేక, కళాశాలలను నిర్వహించలేక కళాశాల యాజమాన్యాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వని కారణంగా విద్యార్థులు పై చదువులకు పోలేక,ఉద్యోగాన్వేషణ చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా విద్యా దీవెన,వసతి దీవెన పథకాల కింద పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల రూపాయలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవాలి.

ఈ రబీ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 12,07,500 ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంట వేశారు. దాదాపు37.61 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. ఒక్కొక్క ఎకరాకు రైతుకు 50 వేల రూపాయల నుంచి 70 వేల రూపాయల వరకు ఖర్చయింది. క్వింటాలుకు 2400 రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించింది. కానీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దీనివలన క్వింటాలకు 1500 రూపాయలు చొప్పున రైతులు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. ఒక్కొక్క క్వింటాల్ మీద రైతులు 900 రూపాయలు నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వము మీనమేషాలు లెక్కిస్తూ, నిమ్మకు నీరె త్తినట్లు, ఉలుకు పలుకు లేకుండా ఉంది. మార్క్ఫెడ్ ద్వారా వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాలకు 2400 రూపాయలు చొప్పున ప్రభుత్వమే కొనాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నవ్యాంధ్రా సాధన కోసం ఏపీ సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన సంస్కరణలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేస్తాయి
- ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడతాయి
- చిత్తూరు ఎంపీ ప్రసాదరావు ఉద్ఘాటన
- ప్రగతి పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్న



**చిత్తూరు కదిలించే వార్త 9 ఏప్రిల్** చిత్తూరులో నవ్యాంధ్రప్రదేశ్ సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంస్కరణలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప జేస్తాయన్నారు .ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడతాయని ఉద్ఘాటించిన ఆయన..., చిత్తూరు పార్లమెంటు ప్రగతి పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయని తెలియజేశారు. వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి మావిగన్ అనే అంశాన్ని తెరపైకి తెచ్చిన నేపథ్యంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు. ఎన్డీఏ సర్కార్ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రాజధానిని నిర్మించి, అమరావతి రాజధాని కావాలని, దీనికి సంబంధించి వేల ఎకరాలు అవసరమని చెప్పిన వారు ఇప్పుడు ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను మభ్యపెట్టడం వారి దిగజారుడు రాజకీయాలకు ఎన్డీఏ సర్కార్ సహకారంతో సాధిస్తోందని ఆయన చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు.... ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ..,ఓ ప్రణాళిక బద్ధంగా ప్రజలకు సుపరిపాలన అందించడం తమ అందరికీ గర్వకారణంగా ఉందన్నారు. ఇకనైనా ప్రతిపక్షాలు తమ వైఖరిని మార్చుకోవాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హితవు పలికారు.

# అన్నా క్యాంటీన్లను సక్రమంగా నిర్వహించాలి.

### - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 9 ఏప్రిల్**

తిరుపతిలో అన్నా క్యాంటీన్లను సక్రమంగా నిర్వహించాలని, ఎటువంటి లోపాలు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం నగరంలోని స్విమ్స్ కూడలి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాయంత్రం భోజనం చేస్తున్న వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వచ్చేవారికి నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. అన్నం వృధా చేయకుండా తగినంత తీసుకోవాలని తెలిపారు. ఒక్కొక్కరు ఒక్క టోకెన్ మాత్రమే తీసుకోవాలని సూచించారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. ప్రజల నుండి ఎటువంటి పిర్యాదులు అందకుండా జాగ్రత్తగా శుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు.

# స్విమ్స్‌లో వివక్షపై రాష్ట్ర ఎస్సీ చైర్మన్ జవహర్‌ను కలిసిన స్విమ్స్ బృందం

### - దళిత, బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలనీ డిమాండ్





**తిరుపతి రూరల్ కదిలించేవారు 9 ఏప్రిల్** తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్విమ్స్ బృందం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కలిసి వినతి పత్రం సమర్పించింది. ఆసుపత్రిలో పనిచేస్తున్న దళిత, బడుగు బలహీన వర్గాలకు చెందిన కార్మికుల పట్ల స్విమ్స్ యాజమాన్యం వివక్షపూరిత వైఖరిని అవలంబిస్తున్నదని వారు వివరించారు.కలెక్టరేట్‌లో కలిసిన స్విమ్స్ బృందంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి. రవి, అధ్యక్షులు వి. సూరి, కోశాధికారి మారి ముత్తు, నాయకులు గోపి, బి. వెంకటేష్, మునేంద్ర, పి. వెంకటేష్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్విమ్స్ ఆసుపత్రిలో సంవత్సరాలుగా సేవలందిస్తున్న కార్మికులకు పలుమార్లు హామీలు ఇస్తూ సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తోందని తెలిపారు.స్విమ్స్‌లో జరుగుతున్న అన్యాయాలు, వివక్షపూరిత వైఖరి, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా వాయిదా వేస్తున్న విషయాలను సవివరంగా బృందం వివరించింది. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ స్పందిస్తూ, ఈ సమస్యలపై రేపు తిరుపతి పద్మావతి అతిథి గృహంలో టిటిడి ఉన్నతాధికారులతో సమావేశం ఉందని తెలిపారు. ఆ సమావేశంలో ఈ విషయాలను చర్చించి పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు.అనంతరం సాయంత్రం 5 గంటలకు పద్మావతి అతిథి గృహంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి, ఆర్బిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి. అంజయ్య, ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్విమ్స్ బృందం నాయకులు తెలిపారు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం.

**వేముల కదిలించే వార్త ఏప్రిల్ 09** వేములలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ ప్రారంభం అయినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ దక్షిణా మూర్తి పేర్కొన్నారు.గురువారం స్థానిక వేముల పంచాయతీ పరిధిలోనీ పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల ఇంటింటికి వెళ్లి అడ్మిషన్స్ కోసం ఆ కళాశాల అధ్యాపక బృందం ప్రచారం చేపట్టారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఇసీ, హెచ్ ఇ సీ, గ్రూప్ లు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలియజేసారు. పదవ తరగతి పాస్ అయినా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాల కోసం ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని అయన కోరారు . ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మస్తానయ్య, సుబ్బారాయుడు, బాలయ్య, భాస్కర, అంజాద్ అలీ, జగన్, సతీష్ రెడ్డి, పుల్లయ్య, బాబీ, పాల్గున్నారు.



# తిరుపతి జిల్లాలో పోలీసులు 59 ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలకు పాల్పడిన ముఠా అరెస్ట్.

**తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 9 ఏప్రిల్** తిరుపతి రూరల్ లో రామచంద్రపురం మండలం లోమూడు సంవత్సరాల పాటు దొంగతనాలు చేసి తప్పించుకొని తిరుగుతున్న దొంగల ముఠా.5 నుండి 10 వేల రూపాయల విలువ చేసే ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ కోసం సుమారు 83 లక్షల విలువైన ట్రాన్స్ ఫార్మర్లను పగులగొట్టి రైతులకు ఆర్థికంగా, పంటల సంరక్షణలో ఇబ్బంది కలిగించి నష్టం కలిగిస్తున్న దొంగలు. రాగి వైర్ల దొంగతనం కోసం వ్యవసాయ పొలాల్లోని ట్రాన్స్ ఫార్మర్లను లక్ష్యంగా చేసుకున్న దొంగల ముఠా.ఒక వైపు పంట నష్టం మరో వైపు కొత్త ట్రాన్స్ఫార్మర్లను అమర్చడంలో ఆలస్యంతో రైతులకు తీవ్రమైన ఇబ్బందులు.రైతుల ఇబ్బందులను గుర్తించి, ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ.రైతులను ఇబ్బందులకు గురి చేసిన నిందితులపై కఠిన చర్యలు ౢాణ యాక్ట్ నమోదు దిశగా చర్యలు తిరుపతి జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన ట్రాన్స్ఫార్మర్ దొంగతన కేసులను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా పోలీసు యంత్రాంగం, మూడు సంవత్సరాలుగా దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకుంటున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసి గుట్టు రట్టు చేసింది. ఈ ముఠా సుమారు 59 ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని రాగి వైర్లను దొంగిలించినట్లు విచారణలో తేలింది.ఈరోజు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వివరాలను క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీ A. శ్రీనివాసులు మరియు చంద్రగిరి డియస్పీ శ్రీ బేతపూడి ప్రసాద్ వెల్లడించారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్. మాట్లాడుతూ రైతుల జీవనాధారమైన వ్యవసాయానికి భంగం కలిగించే ఇటువంటి నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని . చిన్న మొత్తంలో లాభం కోసం కోట్లాది రూపాయల నష్టం కలిగించే దొంగలపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. అవసరమైతే ౢాణ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారువ్యవసాయ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేయడం వల్ల రైతులు ఒకవైపు పంట నష్టాన్ని, మరోవైపు విద్యుత్ సరఫరా లోపంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి సంఘటనలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది అని తెలిపారు.దొంగ సొత్తు కొనుగోలు చేసే వారూ నేరస్తులే భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించము కఠినంగా వ్యవహరిస్తాం అని స్పష్టం చేశారు.ఈ ముఠా 5 నుండి 10 వేల రూపాయల విలువైన రాగి వైర్ల కోసం సుమారు రూ.83 లక్షల విలువైన ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం కలిగించినట్లు గుర్తించారు.రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ క్రైమ్ అదనపు ఎస్పీ A. శ్రీనివాసులు మరియు చంద్రగిరి డియస్పీ బేతపూడి ప్రసాద్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పక్కా ప్రణాళికతో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఇప్పటివరకు ఎక్కడా అరెస్ట్ కాని నలుగురు నిందితులను 08-04-2026 రాత్రి రామచంద్రాపురం మండలం ముత్యాలమ్మ గుడి ఆర్చ్ సమీపంలో అరెస్ట్ చేశారు. వారి విచారణలో తిరుపతి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 19 కేసులకు సంబంధించి 59 ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది.నిందితుల వద్ద నుండి సుమారు రూ.2.72 లక్షల విలువ గల 252 కేజీల రాగి వైర్లు, నేరానికి ఉపయోగించిన మూడు మోటార్ సైకిళ్ళు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.దొంగతనానికి సంబంధించిన రాగి వైర్లను కొనుగోలు చేసిన ముగ్గురు రిసీవర్లపై కూడా కేసులు నమోదు చేసి, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అరెస్ట్ కాబడిన ముద్దాయిలు :1.పరమాల చంద్రయ్య, ఏ నాసోడు, వ 45 సం. తండ్రి. లేట్ చెంగయ్య, తాటికొన, దోర్నకంబాల, చంద్రగిరి మండలము,



తిరుపతి జిల్లా.2. గాలి బాలాజీ, వ 46 సం. తండ్రి లేట్ సుబ్బరామయ్య, సవటకాలువ, డోర్నకంబాల, చంద్రగిరి మండలము, తిరుపతి జిల్లా. 3. తుపాకుల పవన్ కుమార్, ఏ కళ్యాణ్, వ 24 సం తండ్రి. ఆదయ్య, సవటకాలువ, దొర్నకంబాల, చంద్రగిరి మండలము, తిరుపతి జిల్లా.4. అక్షల నాగరాజు, వ 25 సం. తండ్రి కోటయ్య, యానాది సెంటర్, అన్నారావ్ సర్కిల్, తిరుపతి జిల్లా. దొంగ సొత్తు కొన్న వ్యక్తులు:1. హేమంత్, గోరపల్లిగుంట, నాయుడు పేట ఇతని ఆద్వర్యం లో పై తెలఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు ఇన్స్పెక్టర్ శ్రీ వీ.సురేష్ కుమార్, RC పురం PS యస్. ఐ శ్రీ వీ. భక్తవత్సలం మరియు పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్, వేంకటేశులు, శ్రీనివాసులు, ఓబుల్ రెడ్డి మరియు కానిస్టేబుల్ జ. మహేష్, చంద్రగిరి PS SI శ్రీ దీ. రవి ప్రకాష్ రెడ్డి, కానిస్టేబుళ్లు మునిరత్నం, శ్రీనివాస రావు, గిరిబాబు, సూర్యనారాయణ లను జిల్లా ఎస్పీ అభినందించి, వారికి రివార్డ్ అందజేయనున్నట్లు తెలిపారు.

# వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చిత్తూరు డి సి సి బి బ్యాంక్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 9 ఏప్రిల్**

తిరుపతిలో రూరల్ తిమ్మనాయుడుపాలెం పాధమిక వ్యవసాయ సహకార సంఘం పాలకమండలి వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. కొత్తగా నియమించబడిన తిమ్మి నాయుడుపాలెం సింగిల్ విండో చైర్మన్ గా నరేష్ రెడ్డి, డైరక్టర్ లు రాజశేఖర్ రెడ్డి, సంపూర్ణమ్మ ల ప్రమాణస్వీకారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేడుకగా జరిగింది. నియోజకవర్గంలో ఉన్న ఏకైక సింగల్ విండో తిమ్మినాయుడుపాలెం అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. పట్టణీకరణతో తిరుపతిలో వ్యవసాయ భూమి తగ్గిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ డిఎ కూటమి ప్రభుత్వం వ్యవసాయని ఆదుకునేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. నూతన పాలకవర్గం తిమ్మినాడి పరిధిలోని వ్యవసాయదారులకు అండగా నిలిచి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. నూతన పాలకమండలి నిబద్ధతతో పని చేసి రైతులను ఆకట్టుకోవాలని డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి కోరారు. తిమ్మినాడి పాలెం సింగిల్ విండో అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. సామాన్య కార్యకర్త నుంచి చైర్మన్గా సహకార సంఘం లో పనిచేసిన నలుగురు వ్యక్తులు ముఖ్యమంత్రులు అయ్యారని ఆయన చెప్పారు. నూతన పాలకమండలి. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్పర్సన్



సుగుణమ్మ, మందలపు మోహన్ రావు, కోడూరు బాలసుబ్రమణ్యం ఎడిఫై ప్రణీత్ , టిడిపి క్లస్టర్ ఇన్చార్జులు బిజీ కృష్ణ యాదవ్, సురా సుధాకర్, పుష్పావతి యాదవ్, అన్నా అనిత యాదవ్, దంపూరి భాస్కర్ యాదవ్, మునిశేఖర్ రాయల్, మధు, మన్నె శ్రీనివాస్, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, సుధాకర్, మధులత, శిరీషా, రాజేష్ ఆచ్చారి, కొండా రాజమోహన్, ఆళ్వార్ మురళీ, వంశీ, రామకృష్ణా తదితరులు పాల్గొన్నారు

# మంగళం రేణిగుంట రోడ్డు అభివృద్ధికి ముందడుగు తెలుగు గంగ పైప్లైన్ షిప్టింగ్ పనులకు భూమి పూజ

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 9 ఏప్రిల్** తిరుపతి రూరల్ నగర ప్రజల చిరకాల స్వప్నమైన మంగళం ఆర్టిఓ ఆఫీసు నుండి శెట్టిపల్లి మీదుగా రేణిగుంట రోడ్డు వరకు నిలిచిపోయిన రహదారి నిర్మాణ పనులను పునరుద్ధరించే దిశగా కీలక అడుగు పడింది.మంగళం వద్ద తెలుగు గంగ పైప్లైన్ పనులకు తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు.భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, గ్రీనరీ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్. మంగళం నుండి రేణిగుంట రోడ్డు వరకు సుమారు 2.9 కిలోమీటర్ల పొడవు గల ఈ రహదారి పనులు 2019 నుండి నిలిచిపోయాయి.తెలుగు గంగ పైప్లైన్ పనుల కోసం తుడా ఆధ్వర్యంలో తుడా నిధుల నుండి ?2.9 కోట్లు కేటాయించడం జరిగింది.2019లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం TTD సౌకర్యార్థం 19.5 కోట్లతో ఈ రోడ్డు పనులను మంజూరు చేసినప్పటికీతుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి చొరవతో తిరిగి పైప్ లైన్ పనులకు తుడా నిధులు కేటాయింపు.ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు ఎస్ ఈ రవీంద్రయ్య, రెవెన్యూ, తుడా అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు మరియు కూటమి స్థానిక నాయకులు,కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి కన్నీరు మున్నిరుగా విలపిస్తున్న కుటుంబీకులు.





చక్రాయిపేట కదిలించే వార్త 09చక్రాయపేట మండలంలో కొండప్ప గారి పల్లి క్రాస్ వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు.గురువారము ఉదయం రాయచోటికి వెళ్తుండగా రెండు స్కూటీలు ఢీకొన్నాయి. రాయచోటికి వారి పనులు నిమిత్తము వెళుతుండగా గాలివీడు క్రాస్ వద్ద లారీని ఓవర్టేక్ చేయబోయి ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రాయచోటి తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ కుందా శేఖర్ తోపాటు చిలేకంపల్లి గ్రామం నారపరెడ్డి పల్లె కు చెందిన మోరం నాగిరెడ్డి అనే వ్యక్తి కూడా మృతి చెందాడు. మృతదేహాలను వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృత దేహాల వద్ద కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. కుటుంబాన్ని పోషిస్తున్న వ్యక్తులు చనిపోవడంతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. గాలివీడు క్రాస్ వద్ద రెండు స్కూటీలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

## రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, తిరుపతి కస్టర్ ఇంచార్జ్ మబ్బు దేవ నారాయణ రెడ్డి ఘనంగా పుట్టినరోజు వేడుకలు



తిరుపతి రూరల్ కదిలించే వార్త 9 ఏప్రిల్ తిరుపతిలో కపిల్ చేస్తాం రోడ్లో ఈరోజు భారీ ఎత్తున టిడిపి రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ మబ్బు దేవనారాయణ రెడ్డి తిరుపతిలో అన్నదాన కార్యక్రమాలు జన్మదిన శుభాకాంక్షల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ డిప్యూటీ మేయర్, తిరుపతి మున్సిపాలిటీ ఆర్సి మునికృష్ణ ఆధ్వర్యంలో తిరుపతి కపిల్ తీర్థం దగ్గరున్న అందుల ఆశ్రమంలో నిర్వ హించ గా, అక్కడి వారికి వస్త్రదానం, అన్నదానం నిర్వహించి సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ పాల్గొని మబ్బు దేవ నారాయణ రెడ్డి ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఉట్ల సురేంద్ర నాయుడు, జీఔ విజయ్ కుమార్, ఆర్ పి శ్రీనివాసులు, పుష్పావతి యాదవ్ గారు, జయరాం రెడ్డి, కరాటే చంద్ర, లక్ష్మీ, జగ్గా, చంద్రశేఖర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, సుజాతమ్మ, రవి శేఖర్ రెడ్డి, గంజి సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శంకరం, ధనుంజయులు, మని నాయుడు, శీను, దేవచారి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్ ఇన్సెంట్ ఫెర్రర్ మహనీయునికి ఘన నివాళులు: రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 09 :

అనంతపురం నగరంలోని పేదల పెన్నిధి, అనంతపురం ఆశాజ్యోతి, ఆపద్బాంధవుడు ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి కార్యక్రమాన్ని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది పేదలకు బడుగు బలహీన వర్గాలకు వికలాంగులకు పిల్లలకు విద్య, వైద్యం ,ఉపాధి పేదలకు ఇల్లు వ్యవసాయం నీడలు ఇలాంటి అన్ని రంగాల్లో కూడా ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించిన సంస్థ ఒక ఆర్డిటి సమస్త మాత్రమే. ఈరోజు ఆయన జయంతిని పురస్కరించుకొని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులందరూ కలవడం జరిగింది ముఖ్యంగా ఆల్ ఇండియా గెజిటెడ్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రవి శంకర్, జిల్లా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ సుబ్బన్న, ఆర్ట్స్ కళాశాల లెక్చరర్, జూనియర్ కళాశాల లెక్చరర్, ఎంఈఓ తారా చంద్రనాయక్ , REF రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వలికొండ రామకృష్ణ,REF రాయలసీమ అధ్యక్షులు దాసరి ఆదినారాయణ, =జుఖీ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఉద్యోగులు హరి, న్యాయవాది రామాంజనేయులు , రమేష్, తదితరులు పాల్గొన్నారు

# రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను ప్రతి ప్రభుత్వ శాఖ నందు ఖచ్చితంగా అమలు చేయాలి

**– ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను బాధ్యతాయుతంగా అందించాలి**

**– సమాజంలో సమానత్వం స్థాపన కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి: రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్**

**– పి.జి.ఆర్.ఎస్. నందు వచ్చిన అర్జీలను సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలి : రాష్ట్ర ఎస్.సి. కమిషన్ సెక్రటరీ చిన్న రాముడు.**

**– జిల్లాలోని ఎస్.సి. కాలనీలలో శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలి: కమిషన్ సభ్యులు**

**– పి.జి.ఆర్.ఎస్. నందు వచ్చిన అర్జీలపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**– ఎస్.సి. కమిషన్ ద్వారా వచ్చిన అర్జీలకు న్యాయం జరిగేలా పరిష్కారం చర్యలు తీసుకుంటాం జిల్లా ఎస్.పి. ఎల్.సుబ్బరాయుడు**

**– రెవెన్యూ మరియు పోలీస్ విభాగాల సమస్యలను సమగ్రంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం: జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు**

**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 9 ఏప్రిల్**

తిరుపతిలో జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను బాధ్యతాయుతంగా ఉంచాలని అలాగే సమాజంలో సమానత్వం స్థాపన కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలనీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ పేర్కొన్నారు.బుధవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ హాల్ నందు ఎస్.సి లకు సంబందించిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుండి ఆర్జీలను స్వీకరించిన అనంతరం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్సీలపై జరుగుతున్న అఘాయిత్యాల కేసులు మరియు సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఎస్.సి. కమిషన్ సెక్రటరీ చిన్న రాముడు, సభ్యులు శ్రీపతి బాబు, ఎం బిక్షం, ఎస్టీ రామాంజనేయమ్మ, మాజీ మంత్రివర్యులు పరసారత్నం, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, డి.ఆర్.ఓ. నరసింహులు, ఆర్ డి ఓ లు తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట రాం మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి లతో కలసి సంబందిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ సి కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ... ప్రత్యేకంగా పోలీస్ కేసులు, ల్యాండ్ రెవెన్యూ కేసుల్లో జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు కింద స్థాయిలో సరిగా అమలు కావడం లేదని గమనించామని తెలిపారు. ఈ అంశాలను కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో తాను మంత్రిగా పనిచేశానని, ప్రస్తుతం ఎస్సీ కమిషన్ చైర్మన్గా రాష్ట్రంలోని దాదాపు 22 శాతం జనాభాకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించడం అనే బాధ్యతను ప్రభుత్వం తనకు అప్పగించిందని తెలిపారు. గత 10 నెలలుగా అన్ని జిల్లాలు పర్యటిస్తూ దళితులపై జరుగుతున్న దాడులు, భూమి, ఆస్తి, ఆర్థిక సమస్యలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఎస్సీ కమ్యూనిటీకి ఉన్న ప్రత్యేక ప్రివిలేజెస్కి సంబంధించిన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోవాలని, ల్యాండ్, ఫైనాన్స్ మరియు ఇతర అట్రాసిటీ కేసుల ఎక్కువగా వస్తున్నాయని వీటి విషయంలో చట్టప్రకారం సరైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను ఎస్.సి. కమిషన్ చైర్మన్, కమిషన్ సభ్యుల స్వీకరించడం జరిగిందని ఇందులో మొత్తం 105 అర్జీలు రావడం జరిగిందన్నారు. ఈ ఆర్జీలకు సంబంధించి జిల్లాలోని సంబందిత శాఖల అధికారులు పరిశీలించి వాటికి నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు. జిల్లా ఎస్.పి మాట్లాడుతూ కమిషన్ దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించి సమగ్ర నివేదికను అందిస్తామని తెలిపారు. నివేదికలు కేవలం డాక్యుమెంటరీగా కాకుండా, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించిన ఆధారాలతో రూపొందించబడతాయన్నారు. జిల్లా డిఎస్పీ మరియు అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులు ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి సరైన పరిష్కారం చూపుతారని, అవసరమైతే రీ-ఓపెన్ చేసి విచారణ జరుపుతారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా శాంతిభద్రతలు కాపాడుతూ, ప్రజలు భయపడకుండా, న్యాయం జరిగేదనే నమ్మకంతో అధికారులు పని చేస్తారని తెలిపారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు జరుపుతూ, క్షేత్రస్థాయిలో సరిగా స్పందించని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటూ, బాధితులకు చట్టప్రకారం న్యాయం అందిస్తామని తెలిపారు. ఎస్.సి. కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టర్ సమక్షంలో అన్ని విభాగాలు సమావేశమై పి.జి.ఆర్.ఎస్.



నందు ప్రజల నుండి వినతులను స్వీకరిస్తున్నాయని, వీటికి నిర్ణీత సమయంలో పరిష్కారం చూపడం లేదని తెలిపారు. ఆర్జీదరులతో స్నేహపూర్వకంగా సమయానికి ఫాలో-అప్ మరియు సమస్య పరిష్కారం ద్వారా మాత్రమే సంతృప్తి మరియు విశ్వాసం పెరుగుతుందన్నారు. అడంగల్ లోపాలు, పాస్బుక్ లోపాలు, భూమి నంబర్ల సమస్యలపై సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. PGRS ద్వారా సమర్థవంతమైన సేవలందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం పెరుగుతుంది మరియు మంచి పేరు వస్తుందని తెలిపారు. జిల్లాలోని ఎస్.సి. కాలనీలకు సంబంధించి స్థల కేటాయింపు మరియు రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి నెల సివిల్ రైట్స్ ప్రజలకు అందుబాటులో నిర్వహించాలని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో ప్రధానంగా రెవెన్యూ మరియు పోలీస్ విభాగాల సమస్యలను సమగ్రంగా పరిష్కరించడానికి, కలెక్టర్ గారి సూచనల మేరకు సమన్వయ సమావేశాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశాల్లో తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్.హెచ్.వోలు, మండల మరియు డివిజనల్ లెవెల్ అధికారులు, డీఎస్పీలు, ఆర్డీవోలు మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొని, ఈ కార్యక్రమంలో జిల్లాసాంఘిక సంక్షేమ అధికారి భరత్ కుమార్ రెడ్డి, డి.ఎస్.పి. లు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు

## ఊరంధూరులోని మా స్వగృహం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

## టిడిపి మహిళా కార్యకర్తలు మరియు నా సతీమణి కలిసి ఎంతో బొజ్జల ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తిలో రూరల్ లో

అద్భుతంగా ముగ్గులు వేసి, అమరావతిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా, ఈ విజయోత్సవ వేళ కొవ్వొత్తులు మరియు దీపాలు వెలిగించి అమరావతి ఆకాంక్షను ప్రకాశింపజేశారు. ఈ సందర్భంగా అమరావతి మన రాజధానిగా తిరిగి రావడం మనందరికీ ఎంతో సంతోషకరం. ఈ విజయం రాష్ట్ర ప్రజలందరిది. ఈ శుభ సందర్భంలో రాష్ట్ర ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మన అమరావతిని అత్యుత్తమ రాజధానిగా తీర్చిదిద్దుకోవడంలో మనందరం భాగస్వాములవుదాం. అమరావతి పరిరక్షణ కోసం మన రైతన్నలు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది. గత ప్రభుత్వ హయాంలో వారు ఎదుర్కొన్న లాఠీచార్జీలు, అక్రమ కేసులు మరియు ఎదురైన హింస ఎంతో బాధాకరమైనవి. ఆనాడు వారు దీక్షలు చేస్తూ శ్రీకాళహస్తి క్షేత్రానికి విచ్చేసినప్పుడు, ప్రతిపక్షంలో ఉన్నా సరే వారికి అండగా నిలబడి, అమరావతి మన ఏకైక రాజధాని కావాలని ఆకాంక్షించానుకూటమి ప్రభుత్వం సాధించిన ఈ అఖండ విజయం తర్వాత, అమరావతి రైతులు శ్రీకాళహస్తిని దర్శించుకోవడానికి రావడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం కల్పించడమే కాకుండా, ఊరంధూరులోని మా స్వగృహంలో ఆత్మీయ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాడు మా ఇంటి ముంగిట ముగ్గుల మధ్య రైతన్నలతో, ఆడపడుచులతో గడిపిన ఆ క్షణాలు మాకు అత్యంత తీపి జ్ఞాపకాలు. ఈ సందర్భంగా వారికి గౌరవంగా చీరలను అందజేసి సత్కరించుకోవడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ విజయోత్సవ వేళ ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



విచ్చేశారు మా సతీమణి మరియు టీడీపి మహిళా కార్యకర్తలు కలిసి ఎంతో అద్భుతంగా ముగ్గులు వేసి, దీపాలు వెలిగించి అమరావతిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతిని మళ్లీ నిర్మించుకుంటున్నందుకు ఎంతో గర్వంగా ఉంది. రైతన్నల కార్యకర్తలు నాయకులు ఆనందంగా ఉత్సాహంగా పాల్గొన్నారు ఆశయాలకు అనుగుణంగా అమరావతి ప్రగతి పథంలో దూసుకుపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, రాష్ట్ర ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు

## భక్తులను మరింత ఆకట్టుకునేలా ఎస్వీబీసీ ప్రసారాలు టిటిడి జేఈవో డా.ఎ. శరత్

తిరుపతి కదిలించే వార్త 8 ఏప్రిల్

శ్రీవారి భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతి కలిగించేలా శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ .ఎస్వీబీసీ ప్రసారాలను విస్తరించనున్నట్లు టిటిడి జేఈవో వైద్యం, విద్య మరియు ఇంఛార్జి సీఈవో డా. ఎ. శరత్ తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా కార్యాలయానికి వచ్చిన ఆయన, బుధవారం వివిధ శాఖల ప్రతినిధులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రోజువారీ కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందేలా కార్యక్రమాలను మరింత ఆకర్షణీయంగా రూపొందించాలని సూచించారు. “శతమానంభవతి” కార్యక్రమాన్ని క్రమబద్ధీకరించి ప్రతి భక్తునికీ శ్రీవారి ఆశీర్వచనం, అక్షింతలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. “దివ్యానుభూతి” కార్యక్ర మాన్ని మరింత సులభంగా, అందరికీ చేరువగా తీసుకువస్తామని చెప్పారుసోషల్ మీడియా వేదికల ద్వారా ఆకర్షణీయమైన భక్తి కార్యక్రమాలు, భక్తుల అనుభవాలను, ఇతర కార్యక్రమాలను మరింత విస్తృతంగా భక్తులకు చేరవేయనున్నట్లు తెలిపారు. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రసారమవుతున్న కార్యక్రమాలను మరింత నాణ్యంగా అందిస్తామని పేర్కొన్నారుఎస్వీబీసీ ద్వారా శ్రీవారి నిత్యసేవలు, ఉత్సవాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తూ భక్తులకు ఆధ్యాత్మికానుభూతి కలిగిస్తున్నామని తెలిపారు. వేదాలు, ఉపనిషత్తులు, సనాతన ధర్మాన్ని విస్తరించేలా ప్రత్యేక కార్యక్రమాలు



రూపొందించడంతో పాటు, శ్రీవారి వైభవాన్ని మరింత పేరొందిన పండితుల వ్యాఖ్యానాల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారుఅనంతరం కార్యాలయంలో ప్రసారాల రూపకల్పన, రికార్డింగ్, కంటెంట్, కెమెరాలు, ఆడియో మిక్సింగ్, డైలీ ప్రోగ్రామ్ చార్ట్ వంటి అంశాలను పరిశీలించి, అన్ని వివరాలు క్రమబద్ధంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

## నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి.

- ఆహార పదార్థాల్లో నాణ్యత, శుభ్రత పాటించాలి.
- పారదర్శకంగా దుకాణాలు కేటాయింపు.
- కమిషనర్ ఎన్.మౌర్య.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త ఏప్రిల్ 8

తిరుపతిలో ఆడిటోరియంలో ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు పొందిన వారు ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి వ్యాపారాలు నిర్వహించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య దుకాణదారులకు సూచించారు. భారత ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఈట్ స్ట్రీట్ లోని 14దుకాణాలకు బుధవారం కచ్చపి ఆడిటోరియంలో లక్కీ డ్రా నిర్వహించారు. కమిషనర్ ఎన్.మౌర్య స్వయంగా పాల్గొని లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన 14దుకాణాలకు పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహించామని తెలిపారు. ఇందులో 13దుకాణాలు లాటరీ ద్వారా అభ్యర్థులకు కేటాయించగా, 10వ నెంబర్ దుకాణం ఐ స్టోన్ కంపెనీకి నేరుగా కేటాయించామని తెలిపారు. దుకాణదారులు ఖచ్చితంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి సూచనల మేరకు ఆహార పదార్థాలు వినియోగించాలని తెలిపారు. దుకాణ దారులు నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని తెలిపారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వినియోగించరాదని, అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు. ఆరోగ్యంతో ఉన్న వారి చేతనే ఆహారం వండించడం, వడ్డించేలా చూడాలని తెలిపారు. ఆహార పదార్థాలతో పాటు, పరిసరాలను



పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తడి, పొడి చెత్త బుట్టలను వినియోగించాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించరాదని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహార నాణ్యత ప్రమాణాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులచే ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంకటేశ్వర్ రావు, జగదీష్, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక తనిఖీలు

- 34వ డివిజన్ లో 74వ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ
- ముగ్గురు సిబ్బందే ఉండటంపై ఆరా..నేరుగా ఫోన్ చేసిన ఎమ్మెల్యే
- సమయపాలన, ప్రజలతో గౌరంగా ఉండాలని ఎమ్మెల్యే సూచనలు
- కూటమి వచ్చాక సచివాలయ వ్యవస్థ గాడిలో పడిందన్న ఎమ్మెల్యే



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 08 :

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజా సమస్యలపై ఫోకస్ చేస్తూ... మరోసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నగరంలోని 34వ డివిజన్ లోని 74వ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే సచివాలయానికి వెళ్లిన సమయంలో కేవలం ముగ్గురు మాత్రమే సిబ్బంది కనిపించారు. 10మంది ఉండాల్సిన చోట ముగ్గురే ఎందుకు ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఇందులో నలుగురు ఫీల్డ్ విసిట్ వెళ్లారని.. మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఫీల్డ్ లో ఉన్నవారికి ఫోన్లు చేసి ఏ పని మీద వెళ్లారన్న



అంశాల గురించి తెలుసుకున్నారు. ఆ తర్వాత సచివాలయంలో హాజరు శాతాన్ని, పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఇప్పటివరకు ఎప్పుడెప్పుడు ఫిర్యాదులు వచ్చాయి..ఎన్ని ఫిర్యాదులకు పరిష్కారం చూపించారన్న అంశాల గురించి కూలంకుశంగా తెలుసుకున్నారు. సచివాలయానికి సిబ్బంది సమయానికి రావాలని.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై స్పందన వేగంగా ఉండాలన్నారు. అదే సమయంలో ప్రజలతో గౌరవంగా మాట్లాడాలని.. ఎక్కడ ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో ఈ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇప్పుడు ప్రతి సచివాలయంలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థపై ప్రత్యేకంగా మానిటరింగ్ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పీజేఆర్ఎస్ లో ఎక్కువగా రేషన్ కార్డులు, పింఛన్ల మీద దరఖాస్తులు వచ్చాయని.. త్వరలోనే వీటిని మంజూరు చేస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## ఏడుగురు ఏ.ఆర్ కానిస్టేబుళ్లకు పదోన్నతి

- ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించిన జిల్లా ఎస్పీ కి జి.పో.అ.సంఘం కృతజ్ఞతలు

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 08 :

అనంతపురం జిల్లా ఏ.ఆర్ విభాగంలో పని చేస్తున్న ఏడుగురు ఏ.ఆర్ కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించారు. వీరిలో ఆరుగురు 2000 బ్యాచ్ కాగా ఇంకొకరు 2009 బ్యాచ్ కు చెందిన వారు. పదోన్నతి పొందిన ఏడుగురు ఈరోజు జిల్లా ఎస్పీ ని ఈరోజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించిన జిల్లా ఎస్పీ కి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, లక్ష్మీనారాయణలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ



ఇలియాస్ బాషా, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధులు ఉన్నారు.

## వీధి బాలలకు సేవా భారతీ ఉచిత విద్యా బోధన



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 08 :

అనంతపురం అర్బన్:-నగరంలోని నిరుపేద వీధి బాలల కోసం సేవా భారతీ ఆధ్వర్యంలో ఉచిత విద్యా బోధన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం భాగంగా అరవింద్ నగర్‌లోని బాలాంజనేయ స్వామి దేవాలయం సమీపంలో నేడు తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సేవా ప్రముఖ బాబయ్య వ్యవస్థా ప్రముఖుడు రాజగోపాల్ జీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. విద్యతో పాటు సాంస్కృతిక సాంప్రదాయాలు, మానవతా విలువలను చిన్నతనం నుంచే పిల్లల్లో పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత విద్యా బోధనలో పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా కుటుంబ వ్యవస్థ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలపై కూడా అవగాహన కల్పించనున్నారు. అరవింద్ నగర్‌లో ఈ కార్యక్రమాన్ని బి. ఈశ్వరి అభ్యాసకురాలిగా నిర్వహిస్తున్నారు.వీధి బాలలను ఈ కార్యక్రమంలో చేర్పించేందుకు శ్రీదేవి నాయర్ సేవలను అందిస్తున్నారు. అలాగే అరవింద్ నగర్ ఇన్‌చార్జ్ మరక నాగేంద్ర ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తూ, భవిష్యత్తులో సేవా కార్యక్రమాల విస్తరణకు తోడ్పాటునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొని సేవా భారతీకి మద్దతుగా నిలిచారు.

## పోస్టల్ మొదటి స్థానాన్ని సాధించిన సంతోషంలో సంబరాలు



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 08 :

అనంతపురం తపాలా విభాగానికి చెందిన కళ్యాణదుర్గం పోస్టల్ సబ్ డివిజన్, ఆర్థిక సంవత్సరం 2025--2026లో ఆంధ్రప్రదేశ్ సర్కిల్ మొత్తం స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించినట్లు సంతోషంతో తెలియజేస్తున్నాము.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్, అనంతపురం డివిజన్ శ్రీ కె. అమర్‌నాథ్ తెలిపారు: కళ్యాణదుర్గం సబ్ డివిజన్‌కు కేటాయించిన వార్షిక లక్ష్యం 37,875 ఖాతాలు కాగా, మొత్తం 43,549 ఖాతాలను ప్రారంభించి 114.98% సాధనను నమోదు చేయడం విశేషమని అన్నారు.ఈ గొప్ప విజయంపై శ్రీ కె. అమర్‌నాథ్ ఆనందం వ్యక్తం చేస్తూ, కళ్యాణదుర్గం సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్టలు శ్రీ కె. చంద్రశేఖర్ రావు ని మరియు మొత్తం సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ విజయంతో అనంతపురం తపాలా విభాగానికి గౌరవం పెరిగిందని, అలాగే పట్టణ మరియు గ్రామీణ ప్రజలకు తపాలా పొదుపు పథకాల ద్వారా ఆర్థిక భద్రత కల్పించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, తపాలా శాఖ అందిస్తున్న సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా POSB, సుకన్య సమృద్ధి అకౌంట్ (ూూూ), రికరింగ్ డిపాజిట్ (RD), టైం డిపాజిట్ (TD -- 1 సంవత్సరం, ుఞ-2 ్ఘుతీం, 3 సంవత్సరాలు, 5 సంవత్సరాలు), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (NSC), కిసాన్ వికాస్ పత్ర (KVP), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (ూూఖీ), సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (SCSS) వంటి పథకాలు బ్యాంకుల కంటే అధిక వడ్డీ రేట్లు మరియు భారత ప్రభుత్వం హామీతో నమ్మకమైన పొదుపు మార్గాలని పేర్కొన్నారు.అదేవిధంగా, ప్రజలు తమ జీవితాలను పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ూూ×) మరియు రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ూూ×) ద్వారా బీమా చేసుకోవాలని సూచించారు. ూూ× పథకం డిప్లొమా, ఐటీఐ, డిగ్రీ పొందినవారు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు అందుబాటులో ఉండగా, ూూ× గ్రామీణ ప్రజలకు అనుకూలంగా ఉందని తెలిపారు. ఈ రెండు పథకాలు తక్కువ ప్రీమియంతో అధిక బోనస్‌ను అందించడంతో పాటు, భారత రాష్ట్రపతి హామీతో (భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో) పాలసీలు జారీ చేయబడుతున్నాయని వివరించారు.ఇంకా, ప్రస్తుతం PLI/RPLI పునరుద్ధరణ ప్రీమియంలను PhonePe, Google Pay వంటి UPI యాప్‌ల ద్వారా సులభంగా, వేగంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చెల్లించే సౌకర్యం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకొని తమ ఆర్థిక భద్రతను బలోపేతం చేసుకోవాలని అనంతపురం తపాలా విభాగం విజ్ఞప్తి చేస్తోంది.-- సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ అనంతపురం డివిజన్

## గ్రామాల్లో తాగునీటి కొరత తీరుస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

- సమ్మర్ యాక్షన్ ప్లాన్ టీమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ, అవసరం ఉన్న చోట వెంటనే బోరు వేయిస్తున్నారు..
- మొన్న ఒకటో తారీకు నీళ్లు లేవని అడిగారు నేడు బోరు వేయించారు..సమృద్ధిగా నీరు పడటం సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు



కళ్యాణదుర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 08 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఎక్కడా కూడా ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదు అంటూ సమ్మర్ యాక్షన్ టీమ్ ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు గ్రామాల్లో తాగునీటి సమస్యలు తెలుసుకుంటూ అవసరం ఉన్న చోట వెంటనే బోరు వేయించి సమస్య పరిష్కరిస్తున్నారు..ఈ నెల ఒకటో తారీకున కుందుర్పి మండలంలో పింఛన్లు పంపిణీకి వెళ్లిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి కదరంపల్లి గ్రామస్థులు తాగునీళ్లు చాలా ఇబ్బందిగా ఉంది అని అడగ్గానే ఒక వారంలో బోరు వేయిస్తానని మాట ఇచ్చారు నేడు మండల, గ్రామ టీడీపీ నాయకులు దగ్గరుండి బోరు వేయించగా నీళ్లు సమృద్ధిగా పడ్డాయి దీంతో గ్రామస్థులు ఎమ్మెల్యే చెప్పిన మాట తప్పకుండా వారంలోనే బోరు వేయించడం నీళ్లు కూడా పడటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి ఋణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలుపుతున్నారు...

## కలర్ గ్రానైట్ కోసం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ






చిత్తూరు జిల్లా కుప్పం, కదిలించే వార్త, ఏప్రిల్ 08 :

చిత్తూరు జిల్లా కుప్పం మండలం రాజనం గ్రామంలో సర్వే నెంబరు 532 నందు 4.965 హెక్టార్లలో కలర్ గ్రానైట్ ఉత్పత్తికి శ్రీ మహాదేశ్వర గ్రానైట్స్ పార్ట్నర్ శ్రీ కే మోహన్ బాబు మైనింగ్ లీజ్ ప్రాంతం నుండి సగటున వార్షిక ఉత్పత్తి 9610 క్యూబిక్ మీటర్ల ఉత్పత్తిని ప్రతిపాదించింది ఈ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు చిత్తూరు జిల్లా రెవిన్యూ అధికారి మరియు జిల్లా అదనపు మెజిస్ట్రేట్ శ్రీ కె మోహన్ కుమార్ అధ్యక్షతన మరియు కాలుష్య నియంత్రణ మండలి తిరుపతి ప్రాంతీయ కార్యాలయం పర్యావరణ ఇంజనీర్ శ్రీ రాజశేఖర్ మరియు అసిస్టెంట్ ఇంజనీర్ మదన్మోహన్ రెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారు పర్యావరణ సామాజిక కార్యకర్త బీవీ రెడ్డి తగిన సలహాలు సూచనలు తెలియజేశారు

# యువతికి పాంక్రియాస్ నిండా రాళ్లు!

**- సిమ్స్ హాస్పిటల్ లో మరో సంక్లిష్టమైన ప్యాంక్రియాస్ శస్త్రచికిత్స విజయవంతం**

**- పాంక్రియాస్ లో రాళ్లు మన సౌత్ ఇండియాలో సాధారణం.**

**- 1 సంవత్సరం నుండి తరచు తీవ్రమైన కడుపునొప్పి**

**- మందులు వాడినా కనిపించని ఫలితం**

**- మొత్తం రాళ్లు తీసేసిన వైద్య నిపుణులు**

**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, ఏప్రిల్ 09 :**
2026: యువతికి పాంక్రియాస్ నిండా రాళ్లు. మొత్తం రాళ్లు తీసేసిన చిన్న ప్రేగుకు క్లోమం అతికించారు నిపుణుడు డాక్టర్ ఎన్ మహమ్మద్ షాహిద్. చాలా క్లిష్టమైన శస్త్రచికిత్స ని సునాయాసంగా చేసి 5 రోజులు డిశ్చార్జ్ అయిన భవానీ లోకేష్. అనంతపురంలోని బళ్లారి రోడ్ లోని రాచానపల్లె వద్ద ఉన్న సిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం అందించిన వివరాల మేరకు పావగడ గ్రామం తుమకూరు జిల్లా ప్రాంతానికి చెందిన 27 ఏళ్ల గృహిణి భవానీ లోకేష్ 1 సంవత్సరం నుంచి తీవ్రమైన కడుపునొప్పితో బాధ పడుతోంది. వేరేచోట చూపిస్తే క్రానిక్ కాల్సిఫిక్ పాంక్రియాటైటిస్ (పాంక్రియాస్ నిండా రాళ్లు చేరడం) సమస్య ఉందని తెలిసింది. మందులు వాడినా ఉపశమనం లేకపోవడంతో సిమ్స్ హాస్పిటల్ లో ఇలాంటి ఆపరేషన్స్ తరుచుగా చేస్తానని, సక్సెస్ బాగుందని తెలుసుకొని అనంతపురం సిమ్స్ ఆస్పత్రికి వచ్చారు . ఇక్కడ అమేను పరీక్షించిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ మహమ్మద్ షాహిద్ ,క్రిటికల్ కేర్ వైద్య బృందం డాక్టర్ ఏ .సంజనా డాక్టర్ విజయ్ ,డాక్టర్ అరుణ్ ,డాక్టర్ గౌతమ్. ఆమెకు ప్యాంక్రియాస్ నిండా స్టోన్స్ ఉన్నయని ఆపరేషన్ చేసి తీయాల్సి వస్తుంది అని చెప్పారు. ఇలాంటి ఆపరేషన్లు కేవలం హైదరాబాద్‌లో బెంగళూరులో మాత్రమే చేస్తారు.పాంక్రియాస్ ఉండే ప్రదేశం, దాని సంక్లిష్టత కారణంగా ఇది చేయడం కష్టం. పాంక్రియాస్‌కు కుట్లు వేయడం కూడా అంత సులువు కాదు. దాంతో ఎక్కడైనా లీకేజి ఉంటే అది ఇతర అవయవాలకూ ప్రమాదకరం. ఈ సమస్యను త్వరగా గుర్తించి శస్త్రచికిత్స చేయించుకోకపోతే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. కాని అనంతపురం లో రాచనపల్లి దెగ్గర ఉన్నా రా×మీా హాస్పిటల్ లో అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా చేసి, మొత్తం రాళ్లన్నింటినీ తొలగించారు .కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ మహమ్మద్ షాహిద్.

**ఒక పెద్ద శస్త్రచికిత్స విజయవంతమైన ఫలితం కోసం సర్జన్ల బృందం, క్రిటికల్ కేర్ మరియు ఫిజియోథెరపీ మద్దతు ఎల్లప్పుడూ కీలక పాత్ర పోషిస్తాయి.**

"సాధారణంగా క్రానిక్ కాల్సిఫిక్ పాంక్రియాటైటిస్ 30-40 ఏళ్ల మధ్య పురుషులకు వస్తుంటాయి. 50% పేషెంట్లలో కనిపిస్తాయి. ఈ సమస్య ఉన్నవారిలో 25-80% మందికి టైప్ 3సి మధుమేహం వస్తుంది. దీనివల్ల శరీరంలో చక్కెర స్థాయి నియంత్రణ కాదు, తిన్నవి అరిగించే ఎంజైమ్‌లు ఉత్పత్తి కావు. పాంక్రియాస్‌లో రాళ్లు ఏర్పడడం అనేది దీర్ఘకాల సమస్య. ఇవి పాంక్రియాటిక్ కణజాలంలోనే ఏర్పడతాయి. ఈ రాళ్లు పాంక్రియాటిక్ డక్టులకు అడ్డుపడడంతో తీవ్రమైన కడుపునొప్పి వస్తుంది. అలాగే తిన్నవి ఏవీ సరిగా అరగవు. సమయం గడిచేకొద్దీ సమస్య తీవ్రమై, పాంక్రియాస్ పనితీరు దెబ్బతింటుంది. మనం తిన్న ఆహారం అరగడానికి అవసరమైన ఎంజైములు, కొన్ని హార్మోన్లను, ఇన్సులిన్‌ను పాంక్రియాస్ విడుదల చేస్తుంది. పాంక్రియాస్ అనేది జీర్ణక్రియతో పాటు శరీరంలో చక్కెరశాతం నియంత్రణలోనూ చాలా కీలకమైనది. అందులో రాళ్లు ఏర్పడితే అది సరిగా పనిచేయదు. దానివల్ల పోషకాహార లోపం వస్తుంది. ఇది కేవలం శారీరకంగానే కాక మానసికంగా కూడా అనేక సమస్యలకు దారితీస్తుంది అని అన్నరు కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ మహమ్మద్ షాహిద్ స్త్రుతీబ. క్రానిక్ కాల్సిఫిక్ పాంక్రియాటైటిస్ (పాంక్రియాస్ నిండా రాళ్లు చేరడం) సమస్య రావటానికి గల కరణాలు : 1. అధికంగా మద్యం వాడకం, 2. గాల్ బ్లాడర్ లో రాళ్లు 3. జన్యుపరమైన కారణాలు, 4. కీమోథెరపీ చేయించు కోవడం, 5 లూపస్ లాంటి ఆటో ఇమ్యూన్ డిసీజ్‌లు, 6. రక్తంలో కాల్షియం ఎక్కువగా ఉండడం,



7. రక్తంలో కొవ్వు ఎక్కువగా ఉండడం. మొదటి రివ్యూ కి సంతోషంగా వచ్చినప్పుడు అనిత ను ఆసుపత్రి యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ ఎం.అశ్వత్ రెడ్డి , డాక్టర్ జి .స్వరూప్ రెడ్డి సమగ్ర సంరక్షణ ( Comprehensive Helath care ) తో ఇలాంటి సంక్లిష్టమైన శాస్త్ర చికిత్సలు చేయడానికి అవసరమైన advanced medical equipment infrastructure అనంతపురం పట్టణంలోఅందుబాటులోకి తీసుకువచ్చామని వారు పేర్కొన్నారు.

## ఎన్ డీ ఏ కూటమి నాయకుల సహకారంతో ఆర్డీటీ FCRA రెన్యూవల్ అయింది..ఎమ్మెల్యే అమిలినేని

**- కొంతమంది రాజకీయ లబ్ధి కోసం ఆర్డీటీని ఉపయోగించుకోవాలనుకున్నారు**

**- రాజకీయం చేయకూడదు అనే ఫాదర్ ఫెర్రర్ ఆలయానికి వెళ్ళలేదు**




**కళ్యాణదుర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 09 :**
కేంద్ర ప్రభుత్వంలోని ఎన్ డీ ఏ కూటమి ప్రభుత్వం అనేక సార్లు ఆర్డీటీ సంస్థపై సమీక్షించి ఖీజ=ూ రెన్యూవల్ చేసింది తప్ప మరొకటి కాదని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు ప్రజావేదికలో ఆర్డీటీ సంస్థ ఖీజ=ూ కోసం కృషి చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి దళిత ఉపాధ్యాయులు, దళిత నాయకులు గజమాలతో ఘన సన్మానం చేసి కేక్ కట్ చేయించి ఆయనకు జ్ఞాపిక అందజేసారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ అనంతపురంలో స్వర్గీయ ఫాదర్ ఫెర్రర్ స్థాపించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారికి విద్యా, వైద్యం అందించేందుకు పంటకుంటలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలు పెంచి మంచి పంటలు పండించేందుకు విశేషంగా కృషి చేశారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెలితే వారు స్పందించి కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా తో చర్చించి రెన్యూవల్




చేసారని, దేశంలో మరే సంస్థకు రెన్యూవల్ చేయలేదన్నారు..కొంతమంది రాజకీయలబ్ధి కోసం ఆర్డీటీని ఉపయోగించుకోవాలనుకున్నారాని, నేడు కుందుర్పిలోని ఫాదర్ ఫెర్రర్ ఆలయానికి వెళ్లాల్సి ఉన్న ఆది రాజకీయం అవుతుందని వెళ్లలేదని, మరొకరోజు వెళ్లి ఒక గంట సేపు ఆ మహానుభావుడి ఆలయంలో గడిపి వస్తానని తెలిపారు..



## మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరం రెండోవ రోజు కూడా ఘనంగా కొనసాగింది.

**- ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించిన హరీష్ బాబు**

**- కంటి సమస్యలతో బాధపడేవారు తప్పక పరీక్షలు చేయించుకోవాలి -- హరీష్ బాబు**





ధర్మవరం, కదిలించే వార్త, ఏప్రిల్ 09:-- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో, సంస్కృతి సేవా సమితి సహకారంతో, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ (Sankara Nethralaya -- USA) ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ (వీజూఖ) ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరం రెండోవ రోజు కూడా ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా శిబిరాన్ని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు సందర్శించి అక్కడ జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించి వైద్య బృందాన్ని అభినందించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల ఆరోగ్యంపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ వల్లే ఇలాంటి అత్యాధునిక వైద్య సేవలు ధర్మవరం ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, నాణ్యమైన కంటి వైద్య సేవలను తమ ప్రాంతంలోనే పొందగలగడం మంత్రి సేవా దృక్పథానికి నిదర్శనమని ఆయన తెలిపారు. రెండోవ రోజు శిబిరంలో మొత్తం 201 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 24 మందిని కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన ఈ రోగులకు ఈనెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించబడతాయని వెల్లడించారు. అలాగే వివిధ రకాల దృష్టి లోపాలతో బాధపడుతున్న 30 మందిని చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ శిబిరం ఈనెల 14వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందని, కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కంటి పరీక్షలు చేయించుకోవాలని హరీష్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ధర్మవరం నియోజకవర్గంలో మరింత విస్తరించనున్నాయని, ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

## తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలి..ఎమ్మెల్యే అమిలినేని

**- నేను కూడా నిర్మల కాన్వెంట్ లోనే చదువుకున్నా, అక్కడ నేర్చుకున్న ఇంగ్లీష్ ఇప్పుడు ఉపయోగపడుతోంది**

**- బ్రెయినీ స్టార్ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని**

**- ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**



**కళ్యాణదుర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 09 :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని, అది కూడా ఎక్కడా ఏ ఒక్క నాయకుల పేర్లు పెట్టకుండా ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్ అందుస్తున్నారని అన్నారు..నేడు




కళ్యాణదుర్గం పట్టణంలో బ్రెయినీ స్టార్ ప్రయివేట్ పాఠశాల నూతన భవనాన్ని పాఠశాల యాజమాన్యంతో కలసి రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభించారు.. పాఠశాల గదులను, చిన్నారులకు ఆటల గది, సైన్స్ గది, ఇతర గదులను పరిశీలించారు..అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ నా చిన్నప్పుడు నిర్మల కాన్వెంట్ లో విద్యను ప్రారంభించి, అక్కడ నేర్చుకున్న ఇంగ్లీష్ బేసిక్ ఇప్పుడు ఉపయోగపడుతోందని, అలాగే ప్రతి తల్లిదండ్రులు కూడా వారి చిన్నారుల పట్ల జాగ్రత్త వహించి ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు దోహదపడాలని అన్నారు.. ఉన్నత చదువు, సంస్కారం రెండు ఉన్నప్పుడే మంచి ఉన్నత స్థాయికి ఎదుగుతారని, మనం చదువుకునే చదవుతో ఏ దేశంలోనైనా రానించవచ్చని అన్నారు.. ఒక చిన్న పాఠశాలగా 25 మందితో ప్రారంభించి నేడు ఇంత పెద్ద భవంతిలోకి రావడం అది కూడా 250 మంది విద్యార్థులతో పాఠశాల నడుస్తుండటం గొప్ప విషయం ఇందుకు యాజమాన్యం కృషి అమోఘమన్నారు..మన వెనుకబడిన ప్రాంతంలో విద్యపై ఉన్న



మక్కువ చాలా ఎక్కువని, అంతేకాకుండా ఇక్కడ ఉచిత డీఎస్సీ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి 1200 మందికి పైగా శిక్షణ తీసుకుని అందులో కూడా 88 మంది ఉపాధ్యాయులుగా నియమితులు అయ్యారు అంటే అర్థం చేసుకోవాలని, గ్రామాల్లో చాలా చోట్ల పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయి వాటి గురించి ఒక్క మెసేజ్ చేస్తే చాలు స్పందించి వాటికి రిప్లే ఇవ్వడమే కాకుండా సమస్య పారష్కరించే బాధ్యతను నారా లోకేష్ గారు తీసుకుంటున్నారు..రోడ్లు బాగోలేక చాలా గ్రామాలకు బస్సులు కూడా వెళ్లడం లేదు విద్యార్థులు, నడుచుకుంటూ, కొందరు సైకిళ్లలో వెళ్లి చదువు కుం టున్నారు. ఇదే విషయాన్ని రవాణా శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళాం త్వరలో సమస్య పరిష్కరిస్తామని తెలిపార న్నారు.. అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించింది..కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, తెలుగు దేశంపార్టీనాయ కులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి 5లక్షల చెక్కును అందించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 09 :
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన లక్ష్మీదేవి బైక్ ప్రమాదంలో కిందపడి మృతి చెందింది..తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో 5 లక్షల రూపాయలు చెక్కును నేడు లక్ష్మీదేవి కుటుంబ సభ్యులకు స్థానిక టీడీపీ నాయకుల సమక్షంలో ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేశారు..

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన పుల్లెల గోపిచంద్

**- తిరుపతి విమానాశ్రమయంలో మర్యాదపూర్వక భేటిలి**

**- ఎమ్మెల్యే సునీతను కలిసిన అనంతపురం జిల్లా పోలీస్ అధికారులు**

**- అందర్నీ ఆప్యాయంగా పలుకరించిన ఎమ్మెల్యే సునీత**



**తిరుపతి, కదిలించే వార్త, ఏప్రిల్ 09 :**
భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, కోచ్ పుల్లెల గోపిచంద్



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న ఎమ్మెల్యే సునీతకు గోపిచంద్ కనిపించారు. దీంతో ఆయన వెంటనే ఎమ్మెల్యే సునీత వద్దకు వచ్చి ఆప్యాయంగా పలుకరించారు. గతంలో కలిసిన పలు సందర్భాలను గుర్తు



చేసుకున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే సునీతతో తిరుపతిలో పని చేసే అనంతపురం జిల్లాకు చెందిన పలువురు పోలీస్ అధికారులు కలిశారు. సీఐ, ఎస్ఐలు కలవగా వారిని ఆప్యాయంగా పలుకరించారు.